కర్నూలు । నంద్యాల
వార్త
26 ఫిబ్రవరి , 2024 సోమవారం పేజీలు 4

## నాగలూటి-పెద్దచెరువు ప్రాంతాల పరిశీలన..

శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి25, ప్రభాతవార్త



శ్రీగిరిక్షేత్రంలో మార్చి 1 నుండి 11 వ తేది వరకు జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు జరుగునున్న నేపధ్యాంలో ఆదివారం నాడు శ్రీశైలదేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు ఏర్పాట్ల పైన నాగలూటి-పెద్దచెరువు ప్రాంతాలను ఇంజనీరింగ్ ఈఈలు రామకృష్ణ, మురళీధర్‌రెడ్డిలతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అదే విధంగా అవీశాఖ రేంజ్ అధికారి దోరస్వామి,అటవీ సిబ్బంది కూడా ఈ పరిశీలనలో పాల్గొన్నారు.క్షేత్రంకు పెద్ద ఎత్తున భక్తులు కాలినడకన వచ్చె భక్తులకు అటవీశాఖ, వైద్యఆరోగ్యశాఖ సహకారంతో వివిద సౌకర్యాలు కల్పించబడుతున్నాయి.ఈ సందర్బంగా ఈఓ మాట్లడుతూ కాలిబాట మార్గంలో మంచినీటి సదుపాయం, నాగులూటి వద్ద భక్తులు సేదతీరేందుకు వీలుగా జంగిల్ క్లియరెన్స్ చెపట్ట బడిందన్నారు. పెద్దచెరువు వద్ద గత సంవత్సరం కంటే కూడా అదనంగా చలువపందిళ్ళు వేయాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు.కాగా కాలిబాటలో వచ్చే భక్తులకు వైద్యఆరోగ్యశాఖ సమన్వయం తో వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. వైద్యశిబిరాలలో సంబందించిన పూత మందులు, మాత్రలు మొదలైనవి అందుబాటులో వుంచేందుకు చర్యలు చేపట్టాలని దేవస్థాన వైద్య విబాగాన్ని ఆదేశించారు.కాలిబాటన వచ్చే భక్తులకు ఎటువంటి లోటు రాకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# భరత్ అను.. నేను..!

- కర్నూలు టిడిపి అభ్యర్థిగా టీజీ భరత్ ఖరారు
- గెలుపు తమదే అంటున్న భరత్ అభిమానులు
- ఇప్పటికే ప్రచారం పూర్తయిందంటున్న.. కార్యకర్తలు

కర్నూలు, ప్రభాతవార్త :

**టీజీ భరత్ అనే నేను...** శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం.. విధేయత చూపుతానని... అంటూ టీజీ భరత్ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని కర్నూలు టిడిపి శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే టీజీ భరత్ నియోజకవర్గం మొత్తంలో పర్యటించారని.. ప్రజలతో మమేకమయ్యారని.. ప్రజాభిమానం చూరగొన్నారని చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత శనివారం అసెంబ్లీ అభ్యర్థులకు సంబంధించి చేసిన ప్రకటనలో కర్నూలు నియోజకవర్గ అభ్యర్థిగా టీజీ భరత్‌ను ప్రకటించారు. ఇప్పటికే టిడిపి అభ్యర్థి టీజీ భరత్ అనేది స్పష్టంగా ఉంది. అయినప్పటికీ పార్టీ అధికారిక జాబితాలో పేరు ప్రకటించడం మరింత స్పష్టత చేకూర్చింది. దీంతో టీజీ భరత్ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఆనందంతో గెంతులేశారు. కర్నూలు ఎమ్మెల్యేగా భరత్ గెలవడం ఖాయమని ఢంకా భజాయిస్తున్నారు.

కర్నూలు జిల్లాలో ప్రముఖ పారిశ్రామికవేత్త, సీనియర్ పొలిటిషన్ టీజీ వెంకటేష్ కుమారుడు టీజీ భరత్. రాజకీయాల్లోకి వచ్చిన మొదట్లో టీజీ వెంకటేష్ కుమారుడిగా ఆయనకు గుర్తింపు వచ్చింది. కానీ గత ఐదేళ్లుగా కర్నూలు టిడిపి అసెంబ్లీ నాయకుడిగా ప్రజలతో కలిసి నడుస్తున్నాడు. అధికార పార్టీ నాయకులు చేసిన అవినీతిని ప్రశ్నిస్తున్నాడు. అన్నింటిని మించి పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటూ కాపాడుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో ఆయన తండ్రి నుంచి వచ్చిన గుర్తింపుకు మించి వ్యక్తిగత గుర్తింపును సొంతం చేసుకున్నాడు. ముఖ్యంగా యువతలో ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. మహిళలు, మధ్యవయస్సు వారిలో భరత్ అంటే గుర్తింపు వచ్చింది.

• వివరాలు 2లో




## గ్రూప్-2 రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు

- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

నంద్యాల క్రైం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తః

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ నిర్వహించిన గ్రూప్-2 రాత పరీక్షాకేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు స్వయంగా జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా ఈగ్రూప్-2 రాతపరీక్షలకు ఎలాంటి అటంకాలు కలుగకుండా గట్టి పోలీస్‌బందోబస్తులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నంద్యాల పట్టణంలో న్యూక్లియర్ కళాశాల, నారాయణ కళాశాల, వెంకటేశ్వర కళాశాల, రామకృష్ణ డిగ్రీ, నేషనల్, జూనియర్, డిగ్రీ, శాంతినికేతన్ స్కూల్ కళాశాలల వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లే సమయంలో సెల్‌ఫోన్లు, ఎల క్ట్రానిక్ వస్తువులను తీసుకెళ్ళకుండా తనిఖీలు నిర్వహించామని పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు మూసివేయించినట్లు తెలిపారు. పరీక్ష పూర్తి అయ్యే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పాటించాల్సిన నియమ నిబంధనలు అందరు పాటించాలని మాస్‌కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్పీ డిఎస్పీ సంతోష్, సిఐ చంద్రబాబు నాయుడు, ఎస్ఐలు ఉన్నారు.



## ముస్లిం మైనార్టీలపై టిడిపి చిన్నచూపు..!

- టిడిపి ప్రకటించిన 94సీట్లలో కేవలం ఒక సీటు మాత్రమే
- అసెంబ్లీలో ముస్లిం మైనార్టీల ప్రాధాన్యతకు మరిన్ని సీట్లు కావాలి
- ఎమ్మార్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ భాషా

ఆదోని,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



తెలుగుదేశం-జనసేన పార్టీలు శనివారం ప్రకటించిన అభ్య ర్థుల తొలి జాబితాలో ముస్లిం మైనార్టీలపై చిన్నచూపు చూశారని ముస్లిం మైనార్టీ రైట్స్ ఫోరం (ఎమ్మార్పీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ భాషా విమ ర్శించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికలకు సంబంధించి తెదేపా,జనసేన పార్టీలు పొత్తు కుదురుచుకుని ముస్లిం మైనార్టీలకు తీరని అన్యాయం చేశాయన్నారు. తెదేపా ప్రకటి ంచిన 94టిడిపి అభ్యర్థుల జాబితాలో ముస్లిం మైనార్టీలకు కేవలం ఒక్క సీటు మాత్రమే కేటాయించారని దీన్నిబట్టి తెదేపా పార్టీకి ముస్లిం మైనార్టీల పట్ల ఏమాత్రం ప్రేమ ఉందో స్పష్టమవుతుందన్నారు. టిడిపి ప్రకటించిన 94మంది అభ్యర్థులలో నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎండి ఫరూక్ మాత్రమే ఉన్నారన్నారు. జనసేన పార్టీ దక్కించుకున్న 24అసెంబ్లీ సీట్లలో ఐదు అసెంబ్లీ సీట్లను ఆ సామాజిక వర్గానికి చెందిన వారికే కేటాయించారని విమర్శి ంచారు. దీనిని బట్టి ముస్లిం మైనార్టీలు తమ సమస్యలను అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించేందుకు టిడిపి-జనసేన పార్టీల నేతలు తగిన ప్రాధాన్యత లేకుండా చేశారన్నారు. ఇకనైనా ముస్లిం మైనార్టీలు పార్టీల తీరు పట్ల చైతన్యవంతులై తమ హక్కుల సాధన కోసం పోరాటం సాగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అందు లో భాగంగా ఈ నెల 29న ఆదోని పట్టణంలో ముస్లిం మైనార్టీల గర్జన వినిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వాసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌కు శంకుస్థాపన..

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తః



కర్నూలు సర్వజన ప్రభుత్వ వైద్యశాలలో 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రధానమంత్రి అయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌లో భాగంగా దేశంలోని పలు ఎయిమ్స్ వైద్యకళాశాలను జాతికి అంకితం చేయడంతో పాటు వివిధ ప్రభుత్వాసుపత్రుల్లో శంకుస్థాపనలో భాగంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రూ.23.75 కోట్లతో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ బ్లాక్‌ను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆదివారం గుజరాత్ రాష్ట్రం రాజ్‌కోట్ నుండి వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రధాన మంత్రి అయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌లో భాగంగా కర్నూలు సర్వజన ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రూ.23.75 కోట్లతో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రధాన మంత్రి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారన్నారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యానికి పెద్ద పీట వేసిందన్నారు. ప్రస్తుతం మన ప్రభుత్వం సర్వజన వైద్యశాల రాయసీమలోనే మెరుగైన వైద్య చికిత్సలు అందించడంలో మందంజలో ఉందన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారెడ్డి మాట్లాడుతూ గతంలో కరోనా సమయంలో అత్యవసర వార్డులు తక్కువగా ఉన్నందున రోగులు ఇబ్బంది పడిన విషయాన్ని దృష్టిలో వుంచుకొని మెరుగైన వైద్యసహాయం అందజేయడానికి గాను క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు కొరకు ఆదివారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అనంతరం క్రిటికల్ కేర్ బ్లాక్‌కు సంబంధించి ఫైలాన్‌ను జిల్లా కలెక్టరు, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, వైద్యాధికారులు అవిష్కరించారు. కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ రామగిడ్డయ్య, కెఎంసి వైస్ ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ, ఏపీఎంఎస్ఐడిసి ఎస్ఈ రమేష్‌రెడ్డి, ఈఈ శివకుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఆటవీశాఖాధికారుల మాముళ్ళ వసూళ్లు అపాలి



కర్నూలు విద్య, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తః

నల్లమల అటవీ ప్రాంతంలో శ్రీశైలానికి నడకదారిలో వెళ్లె శివ భక్తులపై అటవీశాఖ అధికారులు చేస్తున్న వసూళ్ల అపాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర కోరారు. ఆదివారం నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్‌లో బిజెపి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నాటక, తెలంగాణ, ఏపీ నుంచి శివభక్తులు ప్రజలు అనేక మంది వెంకటాపురం నుండి నల్లమల అటవీ ప్రాంతంలో శ్రీశైలానికి నడకదారిలో వెళ్లె వారి నుండి అటవీశాఖ అధికారులు మామూళ్లు వసూలు చేయడం బాధకరమన్నారు. వసూళ్ల అపకపోతే అందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఖాన్, శ్రీరాములుయాదవ్, గోరంట్ల రామాంజనే యులు, లోకేశ్వరయ్యలు పాల్గొన్నారు.




























# భరత్ అనే.. నేను...!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇంటింటి ప్రచారంలో కర్నూలు నగరంలోని అన్ని వర్గాల ప్రజలకు భరత్ దగ్గరయ్యాడని చెబుతున్నారు. నగరంలోని అన్ని వార్డులలో పర్యటించారు. కొన్ని చోట్ల సమస్యలు గుర్తించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సిట్టి ంగ్ నాయకుల అక్రమాలపై ప్రశ్నించడంలో భరత్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం జిల్లాలో శాసనసభ్యులుగా ఉన్న ప్రతి నాయకుడిపై అవినీతి ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈనేపథ్యంలో టీజీ కుటుంబం ఎలాంటి అవినీతి ఆరోపణలు ఎదుర్కోకుండా ముందుకు సాగడం గమనార్హం. సాధారణంగా ఎమ్మెల్యే పదవి అంటేనే వర్గాలు.. కబ్జాలు.. కమీషన్లు.. బినామీలు.. బెదిరిం పులు.. పర్సంటేజీలు.. దొపిడీలు అనే ప్రస్తుత కాలంలో టీజీ కుటుంబానికి అలాంటి విషయాల్లో ఎక్కడ కూడా అవినీతి మరకలేకపోవడం భరత్‌కు బాగా కలిసివచ్చింది. అవినీతి రహిత న్యాయకత్వం అనే కోణంలో టీజీ భరత్‌ను ప్రజలు అభిమానిస్తున్నారని దేశం నాయకులు చెబుతున్నారు.

ఇదిలా ఉండగా ప్రస్తుత ఎన్నికలలో అధికార వైఎస్సా ర్‌సీపీ సంక్షేమ పథకాలు ఎన్ని తీసుకువచ్చిన కొన్ని కారణాలతో వ్యతిరేకత బాగా వచ్చింది. అందులో ప్రధానంగా ఉద్యోగులు, అర్బన్ ఓటర్లలో అధికార పార్టీ పట్ల వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోంది. అంతేగాక సిట్టింగ్ ఎమ్మెల్యేలు చేసిన అక్రమాలు కూడా ఆ పార్టీకి సమస్యగా మారాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల విజయవకాశాలు ఎవరికి ఉంటాయని విషయాన్ని ఎవరు స్పష్టంగా చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా రాష్ట్రంలో అధికార వైసిపి ప్రతిపక్ష టిడిపి కూటమి నువ్వా నేనా అనే స్థాయిలో పోటీ పడతాయనడంలో సందేహం లేదు. ఇప్పటివరకు కూడా రాజకీయ పరిశీలకుల అంచనాలు, సర్వేలు ఒకవైపే చెప్పడం లేదు. కొందరు అధికార వైసీపీకి బలం ఉందంటే.. మరి కొందరు విపక్ష టిడిపికే బలం ఉందంటున్నారు. అధికారం చేపట్టే విషయంలో ఆ రెండు పార్టీలు చాలా పకడ్బందీగా ప్రణాళిక రూపొందించి ఎన్నికల బరిలో దిగుతున్నాయి. రెండు పార్టీలు కూడా గెలుపు గుర్రాలకే ప్రాధాన్యమిస్తూ గెలిచే అభ్యర్థులను బరిలోకి దింపుతున్నారు. ఈ నేపథ్యంలో టీజీ భరత్ వ్యక్తిగత ఓటు బ్యాంకు కలిగి ఉండడంతో పాటు, తెలుగుదేశం పార్టీ బ్రాండ్‌తో ఎన్నికల బరిలో ఉన్నారు. ఇక ప్రత్యర్థి పార్టీ ఆయనకు పోటీ ఏ స్థాయిలో ఇస్తుంది అనే విషయంలో ఇప్పటివరకు స్పష్టత లేదు. ఏది ఏమైనా కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉద్యోగులు, విద్యావంతుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో అధికార పార్టీ వ్యతిరేక ఓటు ఎక్కువగా ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇది టీజీ భరత్‌కు బాగా కలిసి వచ్చే అంశంగా అంచనాలు వేస్తున్నారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని మైనార్టీలు సైతం భరత వెంట ఉండడం గెలుపునకు బలం చేకూర్చుతోందంటున్నారు. అయితే అయితే ప్రత్యర్థి పార్టీ ఎత్తులు ఎలా ఉండనున్నాయి అనే అంశంతో పాటు టిడిపిలో ఎంపీ అభ్యర్థి ఖరారుతో పాటు ఇతర ప్రమాణాల మేరకు టీజీ భరత్ గెలుపు ఉంటుందని సీనియర్ రాజకీయ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ధర్మపురం పీఠాధిపతి



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి25, ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను ఆదివారంనాడు తమిళనాడు మయిలడుతురైకు చెందిన ధర్మపురం ఆధీన పీఠాధిపతి పరమాచార్య సావమిగల్ శ్రీశైలం మల్లన్న క్షేత్రంకు చేరుకున్నారు. వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ ఏఈఓ హహరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం ప్రముఖులు శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వారికి ఆలయ ఏఈఓ శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.

## నిత్యన్నదాన వితరణకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి25, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు గుంటూరు వాస్తవ్యులు జోన్నలగడ్డ శ్రీకాంత్ కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లు విరాళమును పర్యవేక్షకులు నాగారాజుకు అందజేసారు. ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళాలు అందజేసారు. తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతకు అందజేసారు.

## రాష్ట్ర పునర్నిర్మాణ పోరాట సభకు తరలిరండి

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కె.బాబురావు**



**కర్నూలు కలెక్టరేట్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** అనంతపురం పట్టణం నందు ఈనెల 26 సోమవారం మధ్యాహ్నం 3గంటలకు అనంతపురం క్లాక్‌టవర్ సెంటర్ దగ్గర గల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆం ధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర పునర్నిర్మాణ పోరాట సభకు ముఖ్య అతిథిగా అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్య క్షులు మల్లికార్జున ఖర్గే, సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, మాజీ పీసీసీ అధ్యక్షులు శైలజనాథ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి మరియు జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులు, వామపక్ష పార్టీల నాయకులు హాజరవుతున్న సందర్భంగా కర్నూలు జిల్లా మరియు ఆలూరు, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాల కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నియోజకవర్గాల సమీక్ష సమావేశంలో కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి ఏడు నియోజకవర్గాల నుంచి అనంతపురం బహిరంగ సభకు పెద్దసంఖ్యలో కార్యకర్తలు హాజరుకావాలని ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి, ప్రత్యేక హోదా, ప్రజాసంక్షేమం సాధ్యమని కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధించడం ఖాయమని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త గమనించి అనంతపురంలో జరగబోయే సభకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పార్టీలకు అతీతంగా వాల్మీకి నేతలను గెలిపించుకోవాలి



**కొలిమిగుండ్ల, ఫి బ్రవరి25, ప్ర భాత వార్త:** వాల్మీకులందరూ ఐకమత్యంతో ఉండి పార్టీలకు అతీతంగా వాల్మీకులు పోటీచేసిన స్థానాల్లో నేతలను గెలిపించుకోవాలని ఎం.వి.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులికొండన్న పేర్కొన్నారు. ఆదివారం కొలిమిగుండ్లలో ఆ శాఖ రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ గోపాల్, కార్యవర్గ సభ్యులు సుధాకర్, పెద్దయ్య, శేఖర్, మద్దిలేటి, కంబగిరిస్వామి, ఎర్రన్న తదితరులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి సామాజిక వర్గం ప్రజాప్రతినిధులు చట్టసభల్లో ఉంటే మన ఎస్టీ సాధన వాణిని వినిపించడానికి వీలుగా ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎక్కువ వాతం బోయ వాల్మీకులను అసెంబ్లీ, పార్లమెంట్‌లకు పంపే విధంగా వాల్మీకి సామాజికవర్గ ప్రజలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాను పునరుద్దరించడంలో పార్టీలు విఫలమవుతూనే ఉన్నాయని విమరి ్శంచారు. ఇప్పటికైనా వాల్మీకి బోయలను గుర్తించి వారి ప్రధాన హక్కు ఎస్టీ జాబితా పునరుద్దరించి పార్టీలు తమ హామీని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.

## రూ.2లక్షల గ్యాస్ సబ్సీడీ పంపిణీ

**పత్తికొండ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** స్థానిక అమ్మవారి శాల దగ్గరలోని కార్యాలయం నందు ఆదివారం పోచిమిరెడ్డి సేవాదళ్ కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి రూ.200లు ప్రకారం రూ.2లక్షలు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి రూ.2లక్షల గ్యాస్ సబ్సీడీ పంపిణీ చేశారు. డిసెంబరు 21న సిఎం జగన్ జన్మదినం సందర్భంగా ప్రకటించిన రూ.200గ్యాస్ సబ్సీడీని ఆదివారం అందచేశామన్నారు. మార్చి 10 తర్వాత రాజకీయ నిర్ణయం తీసుకోబోతున్నట్లు అందుకు సేవాదళ్ కుటుంబ సభ్యుల సహకారం కోరారు. అలాగే దూదేకొండ గ్రామం నుండి రాయుడు ఆద్వర్యంలో 30కుటుంబాలు సేవాదళ్ సభ్యత్వం తీసుకున్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..

**ఆదోని రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎస్‌టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసి సుంకన్న అన్నారు. ఈనెల 27న ఉద్యోగుల జేఏసి ఆద్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండ పలువురు ఉపాధ్యాయ సంఘ నాయకులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఎస్‌టియు ఆదోని, కౌతాళం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఎస్‌టియు భవన్ నందు మండల ప్రధాన కార్యదర్శి బి సుధాకర్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదో ్యగుల సమస్యలు పరిష్కరించమంటే అదిగో..ఇదిగో..అంటూ కాలయాపన చేయడం ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. ఎస్‌టియు జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు రామాంజనేయులు మాట్లాడుతూ ఉద్యోగులకు వేల కోట్లలో బకాయిలు పెండింగ్‌లో పెట్టి ఉద్యోగులను వేధించడం సమంజసం కాదన్నారు. వెంటనే ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల ఆర్థిక కార్యదర్శి షేక్షావలి, మండల గౌరవ అధ్యక్షులు ఎల్ రామ్మోహన్‌రెడ్డి, పి రామాంజనేయులు, బాలాజీ నాయక్, పవన్ కళ్యాణ్, గంగా నాయక్, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## దళితుల నిదులు దుర్వినియోగము చేసిన వైసిపిప్రభుత్వం : అబిరుచి మధు



**నంద్యాల, పిబ్రవరి 25, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రాన్ని పాలించే వైసిపి ప్రభుత్వం దలితుల కోసం కేంద్రము విడుదల చేస్తున్న నిదులు దుర్వినియోగము చేసినందని బిజేపి నందా ్యల అసెంబ్లీ అభ్యర్ధి అబిరుచి మదు అరోపించారు. బిజేపి అద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దళిత మోర్చా రచ్చబండల కార్యక్రమమం నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 8 వేల గ్రామా పంచాయతీల్లో బస్తీ సంపర్క్ అబియాన్ పేరుతో కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో బాగంగా ఎపిలో రాష్ట్ర స్థాయి దలిత రచ్చబండ కార్యక్రమము చేపట్టారు ఇందులో బాగంగా నంద్యాలల్లో నిర్వహించిన సభలో అబిరుచి మదు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సి అబివృద్ది కోసం కేంద్రములోని ప్రదాని నరేంద్ర మోడీ నిదులు విడుదల చేస్తే ఇక్కడున్న వైసిపి ప్రభుత్వ వాటిని పక్క దారి పట్టించిందని చెప్పారు. ఎస్సిల సమస్యలపై వారి అబివృద్దిపై ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసిన దర్నాలు చేసిన ఈప్రభుత్వానికి చలనము లేదన్నారు. కేంద్రము ఎస్సిలకు నిదులు విదుద చేస్తే అ నిదులను దుర్వినియోగము చేస్తున్నదని చెప్పారు. రాష్ట్రానికి ఎస్సి మహిళా హోం మంత్రిగా ఉన్న దళితులపై దాడులు దౌర్జ న్యాలు అవమానాలు జరుగుతునే ఉన్నాయని చెప్పారు. పోలీసుల లెక్కల ప్రకారము రాష్ట్రంలో500మంది బాదితులు కేసులు పెట్టిన ఇప్పటివరకు జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఈ ప్రభుత్వంనకు ఎస్సిలపై ఏ మాత్రము అబిమానము ఉందో ఇట్టే అర్థము అవుతుందన్నారు. ఎస్సిల అబివృద్ది కోసం నేటి నుండి బిజెపి ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో రచ్చ బండ కార్యక్రమము నిర్వహిసు ్తన్నదని చెప్పారు.

## వైసిపి పార్టీనివీడి త్వరలోనే టిడిపిలో చేరుతున్న గిరిజన నాయకుడు...?

- : రాజకీయంగా, ఆర్థికంగా గిరజనులను మోసం చేసిన ఘనత వైసిపిదే
- : భారీ స్థాయిలో కరివేన గ్రామంలో గిరిజనుల ఆధ్వర్యంలో చేరికలు
- : శ్రీశైలం నియోజకవర్గంలో గిరిజనులపై చిన్నచూపు చూసిన నాయకులను గద్దెదించుతాం



**ఆత్మకూరు ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో రాజకీయ నాయకులు, అధికార పార్టీలో అసంతృప్తి, అసమతి ఉండడంతో గత మూడు నెలల నుంచి శ్రీశైలం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు కొనసాగుతున్న విషయం అందరికి తెలసిందే. అయితే నియోజకవర్గంలో గిరిజనులను అన్ని విదాలుగా మోసం చేసిన వైసిపిపార్టీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి ఆయన సోదరుడు శిల్పా భూవనేశ్వరరెడ్డికి గిరిజన నాయకుడు రవినాయక్ ఘాటగా సవాల్ విసిరారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 20ఏళ్ళ రాజకీయ చరిత్రలో రాష్ట్ర వ్యాప్తంగా పేరుప్రఖ్యాతలు ఉన్న నాకు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని విదాలుగా ముందుకు వెళ్తూన్నప్పటికి వైసిపి పార్టీలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థానిక ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి గెలుపు కోసం పనిచేసిన ఘనత నాకే ఉందని వివరించారు. మనుషులో ఒక మాట చెబుతూ వెన్నుపోటూ రాజకీయాలు చేస్తూ ఆర్థికంగా నాపై ఎన్నో కొలుకోలేని దెబ్బలు కొట్టడంతో రాజకీయంలో ఇవ్వని సర్వసాదరణమని అనుకోవడం జరిగిందన్నారు. గిరిజనులను వివక్షత చూపిస్తూ అన్ని విదాలుగా ఆర్థికంగా, దెబ్బకొడుతున్న ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి ఉహించని ఎదురుదెబ్బ కొట్టేందుకు గిరిజన సంఘాల నాయకులందరం ఏకమైయామని వివరించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయాల పరిణామాల దృష్ట్య వైసిపి పార్టీని వీడి అతి త్వరలోనే భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీలో చేరికలు కొనసాగించేందుకు రంగం సిద్ధం చేసుకున్నానని వివరించారు. గతంలో నాపై అధికారంను అడ్డుపెట్టుకోని ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి నన్ను లక్షలో నష్ట పుచ్చున్న ఘనత ఆయనకే దక్కిందని వివరించారు. రాష్ట్ర రాజకీయాలను దృష్టిలో ఉంచుకోని శ్రీశైలం నియోజకవర్గంలో అధికార పార్టీలో అసమతి సెగలతో రగలిపోతున్న నాయకులకు బుజ్జగింపులు చేసే ప్రయత్నాలు కొనసాగించిన్నప్పటికి ఆ ఫలితం శున్యంగా మారుతుందని వివరించారు. శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం కరివేన గ్రామంలో మరో నాలుగు రోజులో పెద్దఎత్తున్న తెలుగుదేశం పార్టీలో చేరికలు కొనసాగించడం జరుగుతుందని తెలియజేశారు.

## 250 అరటిచెట్లు నరికవేత - సీఐ



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలం మదనంతపురం గ్రామానికి చెందిన శివశంకర్‌రెడ్డి అనే వ్యక్తికి సంబంధించిన 250 అరటి చెట్లను ప్రత్యర్థులు నరికివేసినట్లు కొలిమిగుండ్ల సీఐ గోపీనాథ్‌రెడ్డి ఆదివారం వెల్లడించారు. గ్రామానికి చెందిన పల్లె ప్రమీల, ముక్క వెంకటనాథ్‌రెడ్డి, వెంకటరామిరెడ్డిలు శివశంకర్‌రెడ్డి పై పగతో అరటితోటలోకి ప్రవేశించి నిర్దాక్షణ్యంగా అరటిచెట్లను నరికివేశారని బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చెట్లను నరుకుతున్న సమయంలో శివశంకర్‌రెడ్డి అడ్డుపడగా అతని పై దాడిచేసి చంపుతామని బెదిరించినట్లు సీఐ గోపీనాథ్‌రెడ్డి పేర్కొన్నారు.

## ప్రైవేట్ వాహనాల స్టాండ్‌గా ఆర్టీసీ బస్టాండ్

**- తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కొంటున్న ఆర్టీసీ డ్రైవర్లు, ప్రయాణికులు**



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రైవేట్ వాహనాల పార్కింగ్ స్టాండ్‌గా మారిపోయింది. ప్రైవేట్ వాహన యజమానులు, ట్రాక్టర్లు, జీపులు, మోటర్ సైకిళ్లు ఇష్టానుసారంగా ఆర్టీసీ బస్టాండ్‌లో నిలిపివేస్తుండడంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్లు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా ఆర్టీసీ బస్టాండ్‌లో వాహనాలు పారి ్కంగ్ చేస్తుండడంతో బస్సులు బస్టాండ్ లోపలికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని ఆర్టీసీ డ్రైవర్లు వాపోతున్నారు. ఆర్టీసీ అధికారులు కాని, స్థానిక పోలీసులు కాని ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్లు, ప్రయాణికులకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రైవేట్ వాహన యజమానుల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జయహో బిసి సదస్సులో పాల్గొన్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన



**తుగ్గలి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో ఎంఆర్‌సి ఫంక్షన్ హాల్ నందు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ బిటి నాయుడు, కర్నూలు పార్లమెంట్ రాష్ట్ర బిసి సెల్ నాయకుడు సత్రం రామకృష్ణల అధ్యక్షతన నిర్వహించిన జయహో బిసి సదస్సు కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభిస్తే ఎన్‌టిఆర్ టిడిపి పార్టీ ఏర్పాటు చేసి బిసిలకు రాజకీయంతో రాజ్యాధికారం కల్పించి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన ఘనత టిడిపికే దక్కిందనా ్నరు. వైసిపి ప్రభుత్వంలో బిసిలకు ప్రాధాన్యత ఇవ్వలేదని బిసిలకు అన్యాయం చేశారని ఆయన మండిపడ్డారు. దీంతో వైసిపి దుర్మార్గ పాలనకు చరమగీతం పాడేందుకు సమిష్టిగా కృషి చేసి టిడిపి, జనసేన కూటమి గెలుపునకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. బిసి సదస్సులో మాజీ మంత్రి కెఈ ప్రభాకర్, జోనల్ ఇంచార్ జ్ నరసింహులు, టిడిపి సీనియర్ నాయకులు రాంపుల్లయ్య యాదవ్, జిల్లా ఇంచార్జ్‌లు, తుగ్గలి మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణదాన ట్రస్ట్‌కు చైన్నే దాత విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి25, ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ప్రాణదాణ ట్రస్ట్‌కు తమిళనాడు రాష్ట్రం చైన్నె వాస్తవ్యులు మదు కోనేరు అనుదాత ఆదివారంనాడు శ్రీశైలందేవస్థానం ఈఓ డి.పెద్దిరాజుకు ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1,00.001/-ల విరాళం చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులకు ఈఓ శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి25, ప్రభాతవార ్త :** శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్స వం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్స వమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## సరికొత్త భారత్ నిర్మాణమే బిజెపి లక్ష్యం



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తః** సరికొత్త భారత్ నిర్మాణమే బిజెపి లక్ష్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర పేర్కొనా ్నరు. భారత దేశంలో సుదీర్ఘకాలంగా పాలించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ ప్రయోజనాలు, అవినీతి తప్ప దేశాభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ ఏనాడు పాటుపడలేదని నగరూరు తెలిపారు. ఆదివారం నగరంలోని బంగారుపేట తదితర ప్రాంతాల్లో జరిగిన ప్రజాపోరు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ సరికొత్త భారత్ నిర్మాణ లక్ష్యంగా భారతీయ జనతాపార్టీ పనిచేస్తుందని ప్రజల కలలే ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పంగా పరిపాలన చేస్తున్నారని దేశాభివృద్ధి ఆశయంగా దేశభవిష్యత్తును నిర్మించడం, దేశాన్ని అభివృద్ధి పరుస్తూ ప్రధాని పరిపాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మాలతి, అనిత, జ్యోతి, జయశ్రీ, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఖాన్, రామాంజనేయులు, లోకేశ్వరయ్య భగత్ తేజ రామ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో ప్రజల దాహార్తీనీ తీర్చేందుకు ముందుంటాం

- : ప్రజా సమస్యలపై పట్టణంలో వివిద వార్డులో సుడిగాలి పర్యటన
- : పట్టణ అభివృద్ధి పనులో మంచినీరు, పైప్పులైన్లు, చేతి పంప్పుల మరమ్మత్తులపై ప్రత్యేక చొరవ
- : మున్సి పల్ కోఆప్షన్‌సభ్యులు ఎంఎ రషీద్



**ఆత్మకూరు ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** వేసవి కాలంలో పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు మున్సి పల్ అధికారులు, కౌన్సి లర్లు, ప్రజలకు అందుబాటులో ఉంటామని ఆత్మకూరు మున్సి పల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్, కమీషనర్ హరిప్రసాద్‌లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పలు వార్డులలో ప్రజా సమస్యలపై కౌన్సి లరులతో కలసి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మున్సి పల్ కోఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సి పల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా పర్యవేక్షణలో చేతి పంప్పులు, పైప్పులైన్లు, బోరు మోటర్లతో పాటు బావులలో ఊట జలాలను గుర్తించి ప్రజలకు త్రాగునీటి ఎద్దడి నివారించే విదంగా చొరవ తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా సమస్యలపై వివిద వార్డులలో పర్యటించి వెంటనే అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. పట్టణంలోని ప్రధానమైన వార్డులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలు, సీసీ రోడ్లు, డ్రైనేజి కాల్వలతో పాటు మంచినీటి సమస్య పరిష్కార మార్గం చూపించే విదంగా మున్సి పల్ అధికారులు పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ఎక్కడైతే ఎక్కువగా నీటి ఎద్దడి ఉంటుందో ఆ వార్డులలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని వివరించారు. ప్రజలకు నీటి సౌకర్యం కల్పించే విదంగా ఎప్పకప్పుడు వార్డులలో పర్యటన కొనసాగిస్తునే ఉంటామని వివరించారు. వీరి వెంటా వైసిపి నాయకులు తిమోతి, రఫిక్, వార్డు కౌన్సి లర్లు, మున్సి పల్ ఇంజనీరింగ్ విబాగం ఏఈ బాష, టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొటెక్షన్ వాచర్‌పై చిరుత దాడి!

**మహానంది, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తః** మహానంది నల్లమల అటవీప్రాంతంలో బైరెని సెక్షన్ నందు ప్రొటెక్షన్ వాచర్‌గా విధులు అజీమ్ అనే వ్యక్తిపై చిరుత దాడిచేసినట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని చిరుత దాడిలో గాయపడ్డ ప్రొటెక్షన్ వాచర్‌ను అంబులెన్స్ సహాయంతో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేడు చలో అనంతపురం కార్యక్రమం విజయవంతం చేయండి

- : కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా నాయకులు గ్రందివేముల బాలన్న
- : శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల నుంచి భారీ జనభాతో అనంతపురం
- : రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



**ఆత్మకూరు ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** నేడు రాష్ట్ర వ్యాప్తంగా రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను కొనసాగించడం జరుగుతుందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మాజీ గ్రందాలయ చైర్మన్ గ్రందివేముల బాలన్న పేర్కొన్నారు. నేడు చలో అనంతపురం కార్యక్రమంను విజయవంతం చేసేందుకు జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల నుంచి భారీ జనాభతో అనంతపురం జిల్లాకు తరలించేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం రావడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వివరించారు. రాష్ట్రంలో ప్రత్యేక హోదా సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ ఓ ప్రణాళిక ముందుకు వెళ్తూందని వివరించారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయో ఎన్నికలకు 175 అసెంబ్లీ స్థానాలలో ఎంఎల్ఏ అభ్యర్థులను పార్టీ ఆదిష్టానం ఖరారు చేయబోతుందని వివరించారు. ఆ రేసులో శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలో పార్టీ ఆదిష్టానం అవకాశం కల్పిస్తే ఎంఎల్ఏ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు సిద్దంగా ఉన్నానని ఆదివారం పట్టణంలో పాత్రికేయుల సమావేశంలో తెలియజేశారు.

## మృతిరాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**నందికొట్కూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో జి.శాంతమ్మ అనే మహిళా ఆనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలియడంతో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఆదివారం యం.పి.పి.మురళీకృష్ణారెడ్డి, కొణిదేల చందమాల సురేష్ ఆధ్వర్యంలో నగదును శాంతమ్మ కుమారుడు బి.రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వంగల ప్రతాపరెడ్డి, చల్లా లక్ష్మిరెడ్డి, వేంకటేశ్వర్లు, విష్ణువర్దనరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఎస్‌సి వర్గీకరణ సాధనకై ఉద్యమం ఉధృతం చేస్తాం

**:- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగుల భాస్కర్**

**ఆలూరు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** ఎస్‌సి వర్గీకరణ సాధనకై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగుల భాస్కర్ అన్నారు. ఆదివారం ఆలూరు పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఈ నెల 28న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల అనుబంధ సంఘాల సమీక్ష కరపత్రాలను ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల గాదిలింగ అధ్యక్షతన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఉచ్చర్ల నరసింహులు మాదిగ,ఎంఈఎఫ్ జాతీయ నాయకులు రబిన్ సన్ రాజా మాదిగ,రెడ్డిపోగు విజయ్ మాదిగ కళామండలి రాష్ట్ర నాయకులు,రాచపూడి ఆనంద్ మాదిగ ఎంఎస్‌పి నాయకులు,ఎస్ ఆంధ్రయ్య మాదిగ రాష్ట్ర నాయకులు,ఆశపోగు మధు మాదిగ ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు,ఆశపోగు పరమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు తదితరులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి మాదిగలు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉచ్చురంగ,భాస్కర్,సుధాకర్,శేఖర్ ,బాబు,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన కౌలుట్ల చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహోత్సవాలు

**దేవనకొండ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** ఈ నెల 19వ తేదీ నుండి జరిగిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి చక్రస్నానం,వసంతోత్సవంతో బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిసినట్లు ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ ఛైర్మన్ హనుమంతరెడ్డిలు తెలిపారు. అనంతరం ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ తనిఖీ అధికారి వెంకటేశ్వర్లు,ఆలయ ఛైర్మన్ హనుమంతరెడ్డిల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. హుండీ ఆదాయం రూ.3,54,830లు,కళ్యాణం చదివింపులు రూ.9540 లు,బ్రహ్మోత్సవ మూల చదివింపులు రూ.1,57,680లు,సేవ టికెట్లు రూ.50,725లు,షాపు కలెక్షన్లు రూ.21870లు,వివిధ కానుకల రూపంలో మొత్తం రూ.5,94,645లుఆదాయంవచ్చినట్లు తెలియజేశారు.

## నేడు జరిగే చలో అనంతపురం బహిరంగ సభను జయప్రదం చేయాలి

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** రాష్ట్ర పున:నిర్మాణ పోరాట సభకు ఈ నెల 26న(నేడు) అనంతపురంలో జూనియర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభకు ఆదోని నియోజకర్గ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు కె బాబురావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంఠప్ప అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర పున:నిర్మాణ మరియు అభివృద్ధి దిశగా మార్చాలనే సంకల్పంతో ప్రజల కోసం సరికొత్త విధానాలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు రాబోతుందన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథులుగా జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,ఏఐసిసి కార్యదర్శి ప్రియాంక గాంధీలు హాజరవుతారన్నారు. ఈ సభ పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల అధ్యక్షతన జరుగుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండ మోసం చేసిన బిజెపికి రాష్ట్రంలో ఉన్నటువంటి వైసిపి,టిడిపి, జనసేనలు చీకటి ఒప్పందం చేసుకున్నాయని అందుకే రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదన్నారు. అందుకే భవిష్యత్తులో ఈ మూడు పార్టీలకు ఓటు వేసిన అది బిజెపికే వెళుతుందని రాష్ట్ర ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేయాలన్నా కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందన్నారు. నిత్యావసర ధరల నియంత్రణకు అడ్డుకట్ట వేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని,వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల వైపు నిలుస్తుందని ప్రజలు కాంగ్రెస్ వైపు ప్రయాణించాలని కోరారు. కావున ప్రజలు పెద్దఎత్తున సభకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్,జిల్లా కార్యదర్శి క్రాంతినాయుడు,సీనియర్ నాయకులు సాయినాథ్,రామన్న యాదవ్,అబ్దుల్ హై,ఫరూక్ అహ్మద్,మాణిక్య రాజు,హనుమంతు,నిసార్ అహ్మద్,జయరాం తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి దస్తగిరి స్వామి ఉరుసు ఉత్సవాలు

**:- ఉరుసుకు ముస్తాబైన దస్తగిరి స్వామి దర్గా**

**ఆస్పరి,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్నశ్రీ దస్తగిరి స్వామి 268వ ఉరుసు ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకటరెడ్డి,క్రిష్ణమూర్తి, నర్సి రెడ్డి,వెంకటరామయ్య,స్వాముల వారి మునిమనువళ్లు సత్తార్‌సాహెబ్,రహిమ్ముతుల్లా,అహ్మద్ హుసేన్,దాదాపీర్ సాహెబ్,రోషన్ పీరా సాహెబ్,అహీజ్ రహంతుల్లా సాహెబ్,మాసుం పీరా సాహెబ్,శంషుద్దీన్ సాహెబ్‌లు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉత్సవ వివరాలు ఇలు వున్నాయి ఈ నెల 26న గంధం రోజు రాత్రి స్వామి వారి వంశీకుల ఇంటి నుండి అశ్వంపై గంధం తీసుకొచ్చి గ్రామపెద్దల సమక్షంలో దర్గాకు చేరుకుంటారన్నారు. 27న మంగళవారం ఉరుసు రోజు వేకువజామున గ్రామపెద్దలు,భక్తుల సమక్షంలో భక్తిశ్రద్దలతో అశ్వంను గ్రామంలో వైభవంగా సవారి నిర్వహిస్తారన్నారు. 28న బుధవారం జియారత్ రోజు హజరత్ దస్తగిరి స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో కార్యక్రమాలు ముగుస్తాయన్నారు. గత కొన్నేళ్లుగా మా గ్రామం నందు దస్తగిరి స్వామి ఉరుసును అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవాలకు మహారాష్ట్ర,తెలంగాణ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి మొక్కులు తీర్చుకుంటారన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆస్పరి సిఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## దేవరగట్టులో ప్రత్యేక పూజలు

**హోళగుంద,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మధ్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో ఆలయ అర్చకులు గిరిస్వామి,మనోహర్ స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి విశేష పూజలు చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు కుంకుమ బండారు అంటిస్తూ,మెట్టుమెట్టుకు దీపాలు వెలిగిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవరగట్టు ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## శ్రీచౌడేశ్వరీదేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేశెట్టికి సన్మానం

**నందికొట్కూరు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** ఇంటర్నేషనల్ పీస్ యూనివర్శిటీ వారు చిత్రకారుడు దేశెట్టి శ్రీనువాసులుకు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేయడంతో పట్టణంలోని శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దేశెట్టి దంపతులను ఘనంగా సన్మానించారు. ఆదివారం శ్రీచౌడేశ్వరీదేవి ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాట్లాడుతు తొగటవీర క్షత్రియ కుటుంబ సభ్యులుగా దేశెట్టి శ్రీను చిత్రలేఖనంలో మంచి ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయిలో గోల్డుమెడల్స్,సిల్వర్ మెడల్స్, డాక్టరేట్ సాధించడం పట్ల గర్వపడుతున్నామని వారు తెలిపారు. అంతేకాక నందికొట్కూరులో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో తనకంటూ ఒక గుర్తింపు పొందడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం కౌన్సిలర్ దేశెట్టి సుమలత, దేశెట్టిశ్రీనువాసులును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చింతా రామకృష్ణ,కార్యదర్శి వీరనాల ప్రసాద్, కోశాధికారి పాణ్యం నాగరాజు, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొలిచినవారికికోర్కెలుతీర్చె కొంగుబంగారం శ్రీచెన్నకేశవస్వామి

**నేడు ధ్వజస్తంభ శిఖర ప్రతిష్టమహోత్సవ పూజాలు ప్రారంభం**

**పగిడ్యాల, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో వెలసిన శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి, ఆంజనేయస్వామి వారలు " కొలిచినవారికి కొర్కెలు తీర్చె కొంగుబంగారం " ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో తిరుపతి తిరుమల దేవస్థానం, ఆలయకమిటీ సభ్యులు గ్రామస్తుల, దాతల సహకారంతో 9సంవత్సకాల క్రితం నూతన ఆలయ పునరుద్దరణకు శ్రీకారం చుట్టగా ఇటీవల పూర్తికావడంతో ఆలయ ధ్వజశిఖర ప్రతిష్టమహోత్సవ పూజాకార్యక్రమాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. గత 45సంవత్సరాల క్రితం ఆలయం స్వల్పంగా శిథిలావస్థకు చేరుకోవడంతో నాటి గ్రామ సర్పంచ్ కీ.శే.గౌరయ్యగౌడు మరమ్మత్తులు చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. ఒకే ఆలయంలో శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి, ఆంజనేయస్వామివారలు ఉండటం విశేషం.ఈ ఆలయాలకు దాదాపు 70ఎకరాలకు పైబడి భూములు ఉనా న్నయి. శిథిలావస్థలోఉన్న ఆలయ పునరుద్దరణకు తిరుమల తిరుపతి దేవస్థానం రూ.25లక్షలు ఆర్థికసహాయంతోపాటు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తుల, దాతల నుండి విరాళాలు సేకరించి దాదాపు కోటి రూపాయలతో ఆలయల నిర్మాణం పూర్తికావడంతో ఆదివారం స్వస్తిశోభకృత్ నామసంవత్సరం ఉత్తరాయణ ఋతుమాఘమాస కృష్ణపక్షం బహుళపాడ్యమీ బహుళ పంచీవరకు అనగా 25నుండి 29వతేది స్వాతి నక్షత్రయుక్త మేషలగ్నంలో ఉదయం 9.58గంటలకు యంత్రవిగ్రహధ్వజస్తంభనాభిశిల ప్రాణప్రతిష్ఠ ఉంటుందనీ దేవాలయ అర్చకుడు జి.వంశీమోహన్, ప్రతిష్టాచార్యులు బాలకృష్ణశర్మ, ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. ఆదివారం గోపూజా, గణపతి పూజాస్వస్తి పుణ్యాహావాచనము, ఋత్వికరవారణం, పంచగవ్యప్రాశనం, రక్షాబంధనం, యాగశాల, ప్రవేశం, మండప ప్రోక్షణము, షోడ శస్తంబుపూజనము, ప్రధాన స్వతోభద్రదేవతా కలశస్థాపననవగ్రహదేవతాకలశస్థాపన యంత్రాలకు అభిషేకం, యంత్రపుష్పం, వాస్తు మంటపారాధన మంగళహారతి వేదస్వస్తి తీర్థప్రసాద వినియోగము 26న ప్రాంత:కాలపూజ యంత్ర విగ్రహపంచామృత అభిషేకాలు, ప్రధానదేవత తీర్థప్రసాదవినియోగము, సాయంత్రంప్రదోషకాలపూజ మూలమూర్తుల హోమము, జలాదివాసము, మంగళహారతి, తీర్థప్రసాదవినియగము వేద స్వస్తి. 27న ప్రాంతకాలపూజ యంత్ర విగ్రహాలకు మన్యుసూక్త సహత పంచసూక్తములతో పంచామృత, అభిషేకం, అన్యుస్తూ హవనము తీర్థప్రసాద వినియోగము, వేతస్వస్తి ప్రషోదాలపూజ అంగహోమము, స్వర్ణహోమం, కళాహోమం మహాస్నపనము, మంగళహారతి, 28న ప్రాత:కాలపూజ యంత్రాలకు విగ్రహాలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 108 పురుష సూక్తులతో శ్రీచెనకేశస్వామి అభిషేకం, ప్రతీష్టాంగ హోమములు, మంగళహారతి, తీర్థప్రసాదవినియోగము,వేదస్వస్తి, మధ్యాహ్నం, 12గంటలకు గ్రామోత్సవం వరంగల్ బృందంవారిచే కోలాటంతో విగ్రహాల ఊరేగింపు సాయంత్రం ప్రదోషకాలపూజ పంచశయ్యధివాసాలు, ధాన్యధివాసహోమము, పుష్పాదివాస హోమము, 29న ప్రాత: కాలపూజ యంత్రాలకు విగ్రహాలకు ధ్వజసంభాలకు పంచామృత అభిషేకము, నవరత్నన్యాససంకల్పం, సముహూర్తసమయంలో అనగా స్వాతి నక్షత్రముక్తమేషలగ్నంలో ఉదయం 9.58గంటలకు యంత్ర ప్రతిష్టాపనమూర్తిప్రతిష్టాపన ధ్వజస్తంభశిఖర ప్రాణప్రతిష్టాపన కక్ష్యజ్వాల స్థంభం దర్శనం,కూశ్మాండబలి, పూర్ణాహుతి కలశ ఉద్వాసన కుంభాభిషేకం, తీర్థప్రసాద వినియోగము, అనంతరం అన్నధానం కార్యక్రమం వుటుందనీ అందరు పాల్గొని జయప్రదం చేయాలనీ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## వైభవంగా శ్రీసుదర్శన హోమం

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఎగువ అహోబిల క్షేత్రంలో కొలువైన శ్రీమాలోల నరసింహస్వామి సన్నిధిలో శ్రీసుదర్శన హోమం ఆదివారం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఈహోమంలో నరసింహస్వామి దీక్ష తీసుకున్న భక్తులు దీక్షకాలం ఉండి శ్రీమలోల సన్నిధిలో సుదర్శనహోమం అనంతరం నరసింహస్వామి దీక్ష విరమించారు. గోవింద నామస్మరణలతో మాలోల నరసింహస్వామి సన్నిధి మారిమోగింది,

## డోన్‌లో టిడిపి జెండాను ఎగరేద్దాం

**-బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్**

**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను విడుదల చేయడం జరిగింది. దాంట్లో భాగంగా డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డిని ప్రకటించడంతో బిసి సాధికార సమితి కన్వీనర్ వై నాగేశ్వర్ యాదవ్ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని నారా చంద్రబాబు నాయుడుకు బహుమతిగా ఇచ్చేందుకు బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు సిద్ధంగా ఉన్నాయని డోన్‌లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురేద్దామని రాష్ట్ర అభివృద్ధికి అండగా నిలుద్దామన్నారు. అంతకు ముందు వై నాగేశ్వర్‌యాదవ్, గండికోట రామసుబ్బయ్య, టిడిపి ప్యాపిలి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని కలిసి సన్మానించారు.

## ఉపాధ్యాయ, విద్యార్థుల సంక్షేమమే ఎస్టీయు ధ్యేయం

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** జిల్లాలోని ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కృషిచేస్తుందని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు మౌలాలి, ప్రధాన కార్యదర్శి అజామ్ బేగ్‌లు పేర్కొన్నారు. ఎస్టీయు భవన్‌లో విలేఖరులతో మాట్లాడారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 77వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరిగిందని నంద్యాల జిల్లా నుండి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా శివశంకర్‌ను, రా ష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఈవి గోపాలకృష్ణ, ఇక్బాల్‌ను ఎన్నిక చేశారు. బాధ్యతాయుతంగా పనిచేసి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, శివప్రసాద్‌రెడ్డి, ప్రసాద్, రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ గిరిబోయిన నాగేంద్రకుమార్, ఆర్థిక కార్యదర్శి శివప్రసాద్, వెంకట రమణ, వెంకట్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డిఈఓ, ఆర్జేడి మరో ఐదు మందిపై ఎఫ్ఆర్ నమోదు

**-17 నెలలుగా జీతాలు లేకుండా వేధించిన కేసుల్లో**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** అడ్రస్ లేని కంప్లయిట్‌పై ఎలాంటి విచారణ లేకుండా చేసినట్లు తప్పు రికార్డు సృష్టించి అక్రమంగా సస్పెండ్ చేసిన వైనంపై బాధితుడు కొప్పెర సతీష్‌కుమార్ మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో జనవరి 22న ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన మూడవ పట్టణ సిఐ నరసింహులు కడప పూర్వపు ఆర్జేడి వెంకట కృష్ణారెడ్డి, ఉమ్మడి కర్నూలు పూర్వపు డిఈఓ రంగారెడ్డి కార్యాలయ సిబ్బంది అసిస్టెంటు డైరెక్టరు శివ ప్రకాష్‌రెడ్డి సామేల్ పాల్, సూపరింటెండెంట్ రాజశేఖర్, సెక్షన్ అసిస్టెంట్ కళాజ్యోతి రెవనూరు హెచ్‌ఎం రామచంద్రారెడ్డిలపై ఐపిసి సెక్షన్ 506 రెడ్‌విత్ 34 మరియు 3 (2) (విఎ) ఎస్సీ అట్రాసిటి సెక్షన్ల కింద ఎఫ్ఐ కేసు నమోదుచేసినట్లు బాధితుడు తెలిపారు. 22 ఆగష్టు 30వ తేది అక్రమంగా సస్పెండ్ చేయడం జరిగిందని అవమానించడం, ఆర్థికంగా, మానసికంగా వేధించడంతో ఫిర్యాదు చేసినట్లు సమాచార హక్కుచట్టం దుర్వినియోగం చేశాడనే ఆరోపణపై ఎలాంటి అడ్రస్‌లేని కంప్లయిట్‌పై అధికారులు చర్యలు తీసుకున్నారని ఆరోపించారు. ఈసమస్యపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆఆ ఫౌండేషన్ రాజేంద్ర ప్రసాద్, జయపాల్, జగదీష్, సంజీవ, మౌలి బాష, శంకర్‌రెడ్డి, లాయర్ రాజేంద్రప్రసాద్, మాలమహానాడు ఫోరం సభ్యులు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చిట్యాల ఉరుసు

**క్రిష్ణగిరి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త :** మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో వెలిసిన తాత లాలుస్వామి ఉరుసు ఉత్సవాలు శని వారం అత్యంత వైభవంగా కన్నుల పండగగా జరిగాయి.వేకువజాముననే స్వామి వారి గుర్రంపై ఉత్సవమూర్తిని ఉంచి స్వామివారి అత్యంత పవిత్రమైన గంధంను గ్రామ పురవీధుల గుండా తీసుకొని వచ్చారు.రెండు దర్గాల వద్ద గంధంను ఇచ్చి ముస్లిములు హిందువులు మత సామరస్యంతో భక్తిశ్రద్దలతో ప్రార్థనలు నిర్వహించారు.స్వామి వారి కృప తమపై ఉండి గ్రామంలో పిల్లపాపలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు.పా డిపంటలు పండి గ్రామం,తమ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ ఉత్సవ కార్యక్రమంలో పిల్లలు,స్త్రీలు,పురుషులు,ముసలివారు పాల్గొని ఉత్సవాలు చూసి తరించారు.ఈ ఉత్సవ కార్యక్రమాలు హజరైన అందరకు దాతలు గ్రామపెద్దల సహకారంతో బోజన సదుపాయంను కల్పించారు.ఈ ఉరుసు ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు తలెత్తకుండా వెల్దుర్తి సి.ఐ,క్రిష్ణగిరి యస్.ఐ చంద్రశేఖర్‌రెడ్డి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## తొగట వీర క్షత్రియ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**వెలుగోడు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** తొగటవీర క్షత్రియ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లుగా గౌరవ అధ్యక్షులు పుట్టేపు వెంకటరమణయ్య తెలిపారు. ఆదివారం స్తానిక శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో దేవాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా నీలం వెంకటరామయ్య, కార్యనిర్వహాక అధ్యక్షులుగా పోతుగంటి ఎల్లశేషయ్య, ప్రధాన కార్యదర్శి గా బందా సుబ్రమణ్యం, కోశాధికారిగా నూలు వెంకటయ్య, గౌరవ సలహాదారులుగా యదాటి రవీంద్రుడు, 8 మంది ఉపాధ్యక్షులు, కార్యదర్శిలుగా 7 మందిని ఎన్నుట్లుగా ఆయన తెలిపారు. ఈ సంధర్భంగా అధ్యక్షులు మాట్లాడుతు 2017నుంచి 2024 వరకు 3వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అందరిని కలుపుకొని ఆలయ అభివృద్దికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## నిత్యన్నదాన వితరణ పధకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు గుంటూరు వాస్తవ్యులు జోన్నలగడ్డ శ్రీకాంత్ కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లు విరాళమును పర్యవేక్షకులు నాగారాజుకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళాలు అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతకు అందజేసారు.

## ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తే సహించదం

**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** ప్రజా అభిమానంతో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యే గా గెలిచిన హ్యాట్రిక్ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిపై తప్పుడు రాతలు రాయిస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేయిస్తే సహించమని పీకలబెట్టి,బాపులదొడ్డి వైసిపి నాయకులు మూకారెడ్డి,డీలర్ మహాదేవలు అన్నారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల ఓ డేట్‌లైన్ లేని చైతన్యరథం పత్రికలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిపై మంత్రాలయంలో మహా మాయగాడు అనే కథనాన్ని రాయించి సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. పత్రిక రాయిస్తే ఎక్కడి నుండిరాయించారో..ఎవరు రాయించారో..అని స్పష్టత ఇవ్వకుండ దొంగ చాటుగా కథనాలు రాయించడం తెలుగుదేశం నాయకులకు దక్కుతుందన్నారు. ఎమ్మెల్యేపై ఎన్ని అసత్య ఆరోపణాలు చేసినా వచ్చే ఎన్నికల్లో బాలనాగిరెడ్డి నాల్గోసారి ఎమ్మెల్యేగా గెలవడం తథ్యమన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఏపికి న్యాయం చేస్తుంది

**:-డిసిసి అధ్యక్షులు బాబురావు**

**మాధవరం(మంత్రాలయం),ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం చేస్తుందని డిసిసి అధ్యక్షులు కె.బాబురావు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పునర్నిర్మాణం కార్యక్రమంలో భాగంగా నేడు ఛలో అనంతపురం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పిసిసి అధ్యక్షులు షర్మిలారెడ్డి,సిడబ్ల్యుసి మెంబర్లు రఘువీరారెడ్డి,రాజు,గిడుగు రుద్రరాజు,పల్లంరాజు మరియు మాజీ పిసిసి అధ్యక్షులు శైలజానాథ్ తదితరులు హాజరవుతారన్నారు.10 సం.ల బిజెపి ప్రభుత్వం హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు.రాష్ట్రానికి ప్రత్యేకహోదా,పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ం,విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడం తదితర వాటిని నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందన్నారు.మంత్రాలయం నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిందని మంత్రాలయాన్ని దత్తత తీసుకోవాలని రాహుల్‌గాంధీని కోరామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి భరత్‌కుమార్,పత్తికొండ ఇంఛార్జ్ క్రాంతినాయుడు,షేక్ మహమ్మద్ హుసేన్.సీనియర్ నాయకులు గోపిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రక్తనాళా వైద్యశిబిరానికి విశేష స్పందన...

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా), అవోపా మహిళా విభాగ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఏషియన్ వాస్కులర్ ఆస్పత్రి హైదరాబాద్ వారి సహకారంతో ప్రముఖ ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ సౌజన్యంతో స్థానిక వాసవీ కళ్యాణ మండపంలో ఉచిత రక్తనాళా పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీజీ పాండురంగయ్యాశెట్టి, టీజీ తారానాథ్, రాచోటి సుధాకర్, డాక్టర్ వికాస్, డాక్టర్ సోమాచారి, శిబిరదాత కాకుబాల్ నగేష్ చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అవసరమైన ప్రతిఒక్కరికీ రూ.4500 విలువైన కలర్డ్ డాప్లర్ టెస్ట్ ఉచితంగా చేశామని, రూ.1500 విలువైన సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ కన్సలేషన్ కూడా ఉచితంగా అందించి ఎన్నో వ్యాస్కులర్ వ్యాధులకు నయమయ్యే మార్గాలను అందించామన్నారు. తద్వారా ఖరీదైన వైద్యానికి నోచుకోని ఎంతోమందికి దారి చూపి వారిని ఆరోగ్యవంతులు చేయడంలో సఫలీకృతులైనందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. దాదాపు 338 మంది రోగులు హాజరైవాస్కులర్ వ్యాధికి సంబంధించిన లక్షణాలకు పరిష్కారమార్గం కనుగొనడం జరిగిందని అవోపా పట్టణ ప్రెసిడెంట్ వంకదారి శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. శ్రీ వాసవీ కళ్యాణ మండపం సేవాసమితి వారు కూడా ఉచితంగా వేదికను అందజేసినందుకు అవోపా సభ్యులు, వలంటీర్లు విజయవంతం చేసినందుకు సెక్రటరీ మిర్యాలశ్రీధర్ వారికి ధన్యవాదాలు తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అని, ప్రతిఒక్కరూ సేవా మార్గంలో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఅవోపా ఆదోని అధ్యక్ష కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, మిర్యాల శ్రీధర్, ముఖ్య సలహాదారు డైమండ్ రఘు, సభ్యులు ఈరన్నశెట్టి, వెంకటేష్, రాజేష్, మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు సంగీత, మమతశ్రీ, సభ్యులు హిమబింద, గీత,సంతోషి, ప్రసన్న పాల్గొన్నారు.

## గౌండా ఖాజా మృతికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే,మాజీ సర్పంచ్

**బనగానపల్లెరూరల్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఓల్డ్ రైస్‌మిల్ కాలనీకి చెందిన గౌండా ఖాజా మొహిద్దీన్(70) ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి,బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.అనంతరం ఖాజా మొహిద్దీన్ నివాసానికి చేరుకుని ఆయన భౌతిక కాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అదే విధంగా వారు మాట్లాడుతూ గౌండా ఖాజా మొహిద్దీన్ మృతి చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి తేదేపా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## అంతుచిక్కని వ్యాధితో అల్లాడుతున్న పసిహృదయం

**వెల్దుర్తి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త :** అంతుచిక్కని వ్యాధితో ఓ పసిహృదయం అల్లాడుతున్న సంఘటన మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో చోటుచేసుకుంది.పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబీకుడైన అల్తాఫ్ బైక్ మెకానిక్‌గా జీవనం సాగిస్తున్నాడు.అతను కులాంతర వివాహం చేసుకొని భార్య సునీత,తన ఇద్దరు సంతానమైన ముస్కాన్ 3 సంవత్సరాల కుమార్తె,ఇర్ఫా న్ 3నెలల కుమారుడుతో ఉంటున్నాడు.అయితే అతని రెండో సంతానమైన 3నెలల ఇర్ఫా న్‌కు పుట్టిన 40 రోజుల పురుడు కార్యక్రమం అయిన మరుసటి రోజున జలుబు వచ్చి ముక్కు నుంచి రక్తం కారడం ప్రారంభం కాగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు వైద్యపరీక్షలు చేశారు.రక్తగడ్డకట్టడం లేదని తీ వ్రరక్తస్రావం అవుతుందన్నారు.ఒకసారి రక్తం కారడం ప్రారంభమైతే గడ్డ కట్టడం జరగడం లదన్నారు.అదేవిధంగా ఆ చిన్నారి గుండెకు రంధ్రం ఉందని వైద్యపరీక్షల ద్వార తల్లితండ్రులకు తెలిపారు.ఆ చిన్నారి గడ్డుపరిస్థితిలో ఉన్నట్లు తెలిపారు.తలసేమియా వ్యాధి లక్షణాలు ఉన్నట్లు వైద్యులు తెలిపారని తల్లితండ్రులు అన్నారు.ఆ చిన్నారికి వైద్యపరీక్షల నిమిత్తం తన వద్ద ఉన్న బైక్‌ను పూలవ్యాపారంతో బతుకుతున్న తన తల్లి,బంధువులు సైతం సహాయసహకారాలు అందించడంతో వైద్యం చేయించాడు.అయితే మరల చిన్నారి అస్వస్థతకు గురికాగా కర్నూలు నగరంలోని ప్రైవేట్ వైద్యశాలలో వైద్యంకై తల్లితండ్రులు తీసుకెళ్లగా వైద్యపరీక్షలకే వేలాది రుపాయలు ఖర్చు అవుతాయనడంతో ధీనస్థితిలో ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు తన మిత్రబృందం,సోషల్‌మీడియా ద్వార తనకు తెలిసిన వారందరికి పోస్టులు పెట్టి పేదరికంతో 3నెలల పసికందును ఆదుకోవాలని కోరారు.తాము తమ కుమారునికి వైద్యం చేయించేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నామని తమకు దాతలు ఆపన్నహస్తం అందించాలని తల్లితండ్రులు వేడుకుంటున్నారు.సహాయం చేయదలచిన నేరుగా కలిసి సహాయం చేయాలని,లేనిపక్షంలో తమ 9908823443 అను ఫోన్ నెంబర్‌కు ఫోన్‌పే చేయాలని కన్నీటి పర్యంతమై ధీనస్థితిలో అర్థిస్తున్నారు.3నెలల వయస్సులో విలవిలలాడుతున్నఆపసిహృదయం వైద్యసేవలకైఆపన్నహస్తం అందించేందుకు దాతలు,స్వచ్ఛందసంస్థలు ముందుకు రావాలని మనమంతా కోరుకుందాం.అదేవిధంగా ప్రభుత్వం మెరుగైన వైద్యసేవలు అందించి తమ చిన్నారి కుమారుని ప్రాణాలను కాపాడాలని తల్లితండ్రులు కోరుతున్నారు.

## ఏడు కుటుంబాలకు రూ.11.46లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**బేతంచెర్ల,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** మండలంలోని వివిధ కారణాలచేత వైద్యానికి ఖర్చు చేసుకున్న ఏడు బాధిత కుటుంబాలకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.11.46లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,మున్సిపల్ ఛైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ ఖాజా ఉసేన్‌ల చేతుల మీదుగా ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు పంపిణీ చేయడం జరిగింది.మండలంలోని సిమెంట్‌నగర్‌కు చెందిన కె.శరణ్ ఏంజెల్‌కు రూ.5లక్షలు,బేతంచెర్లకు చెందిన కుంచ లక్ష్మమ్మకు రూ.3.20లక్షలు,ఆర్ఎస్ రంగాపురంకు చెందిన నాగమద్ది నాగేశ్వరరావుకు రూ.2లక్షలు,బేతంచెర్లకు రాయపాటి వెంకటరామిరెడ్డికి రూ.55వేలు,దూదేకుల అనిల్ బాషాకు రూ.22వేలు,గుండా సురేష్ బాబుకు రూ.25వేలు,గోర్లగుట్టకు చెందిన బిజీగాళ్ల మద్దమ్మకు రూ.18వేల చెక్కులను వారు అందజేయడం జరిగింది.వీటిని సద్వినియోగం చేసుకోవాలని బాధిత కుటుంబాలకు వారు తెలియజేశారు.ప్రభుత్వం విద్యతోపాటు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంలో భాగంగానే సీఎం రిలీఫ్ ఫండ్ అందించడం జరుగుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గూని నాగరాజు,జస్వంత్‌రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి,సచివాలయాల టౌన్ కన్వీనర్ డక్కి శేఖర్,గోర్లగుట్ట మాజీ సర్పంచ్ సుధాకరప్ప,బుగ్గన గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

**వెల్దుర్తి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త :** చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని ఏపిసి సి.హెచ్.విజయజ్యోతి,జిసిడిఓ కె.సునీత విద్యార్థినీలకు సూచించారు.వెల్దుర్తి పట్టణ సమీపంలోని కెజీబివి పాఠశాలను వారు ఆకస్మిక తనిఖీ చేశారు.10వ తరగతి,ఇంటర్ విద్యార్థినీలతో వారు మాట్లాడుతూ ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు.8వ తరగతి టా ్యబ్‌లు అవి పనిచేసే విధానాన్ని పరిశీలించారు.10వ తరగతి,ఇంటర్‌లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.అనంతరం పాఠశాల అధ్యాపకులతో సమావేశమై తగు సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జె.భాగ్యమ్మ,ఉపాధ్యాయినీలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమం

**నంద్యాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేందుకు నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని వైఎస్ఆర్ సెంటినరీ హాలులో జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 26వ తేది సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు ఉదయం 9.30గంటలకు హాజరు కావాలని తెలిపారు. స్పందన కార్యక్రమం జిల్లా కేంద్రంతోపాటు మండల, నియోజకవర్గ, డివిజను స్థాయిలో కూడా యధాతథంగా జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## క్రీడల వల్ల ఆరోగ్యం, మానసిక ఉల్లాసం -డిఎస్పీ షర్పిద్దిన్

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరం అని క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆళ్లగడ్డ డిఎస్పీ షేక్ షర్పుద్దీన్ అన్నారు. ఆదివారం స్థానిక రోటరీ ఆరోగ్యవేదిక వద్ద రోటరీ జోష్, హ్యాపి సండే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పీ షర్పుద్దీన్ హాజరయి మాట్లాడుతూ క్రీడల నడక వల్ల అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు. ప్రతిఒక్కరు క్రీడలను తమ జీవితంలో ఒకభాగంగా అలవర్చుకోవాలని తెలిపారు. అలాగే ఆళ్లగడ్డ పట్టణంలో రోటరీ ఆరోగ్యవేదికను ఏర్పాటు చేసి ప్రజలకు, క్రీడాకారులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్న రోటరీ ఆరోగ్యవేదిక వ్యవస్థాపకులు డా.రాంగోపాల్‌రెడ్డి సేవలను ఆయన ప్రశంసించారు. అనంతరం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా.ప్రసాద్, ఆరోగ్యవేదిక వ్యవస్థాపకులు డా.రాంగోపాల్‌రెడ్డి, క్లాప్ థెరపి యోగాలో మెలకువలను వివరించారు. తదుపరి డిఎస్పీ షర్పుద్దీన్‌ను రోటరీ క్లబ్ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది రామాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉంటాం



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తాము ఎల్లప్పుడు కట్టుబడి పనిచేస్తామని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు.అదే విధంగా ముస్లింలను సామాజికంగా,ఆర్థికంగా అభివృద్ధి పరచడమే తమ లక్ష్యమని రానున్న 2024 ఎన్నికల్లో తేదేపా అధికారం చేపట్టడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లిం మైనార్టీల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని ఆయన భరోసా నిచ్చారు.అదే విధంగా తేదేపా అధికారంలోకి రాగానే ముస్లిం మైనార్టీలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న షాదిఖానాలను కూడా పూర్తిచేసి వారి ఆకాంక్షలను తప్పకుండా నెరవేరుస్తామని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు.అలాగే బనగానపల్లె పట్టణంలోని ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కొరకు ఛార్‌కమాన్ మసీదు కాంప్లెక్స్ తమ నిధులు రూ.3లక్షలు వెచ్చించి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి వారి సోదరుడు,బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సహకారంతో నిర్మించడం జరిగింది.ఈ మేరకు ఆదివారం పట్టణంలోని కొండపేటలో గల ఛార్‌కమాన్ మసీదుకు చెందిన అసంపూర్తిగా ఉన్నటువంటి షాపింగ్ కాంప్లెక్స్ గదులను మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి,మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిలు ఘనంగా ప్రారంభించారు.కాగా మసీదుకు సంబంధించినటువంటి కాంప్లెక్స్ నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయి ఎంతో కాలంగా నిర్మాణానికి నోచుకోలేదు.దీంతో స్థానిక ముస్లిం పెద్దలు సమస్యను మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి,ఆయన సోదరుడు బీసీ రాజారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన బీసీ సోదరులు తమ సొంత నిధులు రూ.3లక్షలు వెచ్చించి మసీదు కాంప్లెక్స్‌కు సంబంధించిన మూడు రూమ్‌ల నిర్మాణాన్ని పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ తేదేపా హయాంలో ముస్లింల సంక్షేమానికి బాటలు వేయడం జరిగిందని అలాగే రంజాన్‌తోఫాతో సహా మరిన్నో పథకాలు అమలు చేశామన్నారు.అలాగే ముస్లిం మైనార్టీ కొరకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ముస్లిం యువతకు స్వయం ఉపాధికి తోడ్పాటునందించిన ఘనత తేదేపాకే దక్కుతుందని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా వైకాపా నాయకుల చేతిలో వక్ఫ్‌భూములు సైతం ఆక్రమణకు గురయ్యాయని అలాగే ముస్లిం యువతకు రక్షణ కరువైందన్నారు.ముస్లింల బతుకులు మారాలంటే రాబోయే ఎన్నికల్లో ఈ సైకో వైకాపా నాయకులను ఓడించాలని బనగానపల్లె నియోజకవర్గంలో తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,టిప్‌టాప్ కలాం,బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,కార్పెంటర్ షబ్బీర్,వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్,టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు,టీడీపీ నాయకులు నుసి విష్ణువర్ధన్‌రెడ్డి,తమ్మడపల్లె శివరామిరెడ్డి,గోకులదిన్నె మధుసూదన్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బీసీ వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి,ముస్లిం మతపెద్దలు,ముస్లిం నాయకులు,తేదేపా మైనార్టీసెల్ నాయకులు,సభ్యులు,పట్టణ ప్రజలు,బీసీ కుటుంబ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టిడిపి గెలుపుకోసం కృషిచేద్దాం -మాజీ ఎమ్మెల్యే బుడ్డా



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** టిడిపి గెలుపుకోసం అందరం కలిసి కట్టుగా కృషిచేద్దామని శ్రీశైలం టిడిపి ఇంచార్జీ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో సమావేశం అయ్యారు. ముందుగా బుడ్డాకు గజమాలతో, బోకేలతో నాయకులు అభినందనలు తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుడ్డాను ప్రకటించడంతో నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈసందర ్భంగా బుడ్డా మాట్లాడుతూ ఈఎన్నికల్లో టిడిపి విజయఢంకా మోగించెందుకు శాయశక్తులు కృషిచేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర ్తలకు దిశా నిర్దేశ్యం చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు నందిపాటి నరసింహారెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు బోధనం మల్లెశ్వర్‌రెడ్డి, లాయర్ కృష్ణారెడ్డి, మనోహార్ చౌదరి, వెంగల్‌రెడ్డి పేట శ్రీనివాసులు, జాకీర్‌ఖాన్, అన్వర్ ఖాన్, ఇస్మాయిల్, వైవి సుబ్బారెడ్డి, నందయ్య, సేట్ నాగేశ్వర్‌రావు, సర్పంచ్‌ల సంఘం జాయింట్ సె క్రెటరీ యలగల రామచంద్రుడు, పెద్దన్న, రామచంద్రుడు, ఉప సర్పంచ్ రామలింగారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, సాయిబాబా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే



## నా బాధ్యత -టీజీ భరత్

**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** కర్నూలు నగర వాసుల సంక్షేమం తన బాధ్యతగా తీసుకుంటానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. నగరంలో మౌర్యఇన్‌లో 43వ వార్డు ఇల్లూరు నగర్‌కు చెందిన సురేష్‌తో పాటు 30 కుటుంబాలు టిడిపిలో చేరాయి. అనంతరం టిడిపి యువ నాయకుడు ఇమ్రాన్ అధ్వర్యంలో గడ్డ ప్రాంతానికి చెందిన మహమ్మద్‌తో పాటు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర ్భంగా టీజి వీరందరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ప్రజలంతా ఓటువేసే విధంగా పార్టీలో చేరిన వారందరు కృషిచేయాలని సూచించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ఖర్చులు పెరిగిపోయి పేద ప్రజలందరు చితికిపోయారని చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రభుత్వానికి ఆదాయం పెంచడంతో పాటు ప్రజల సంక్షేమం అభివృద్ధి అందిస్తారని హామి ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు రాజశేఖర్‌రెడ్డి, ఏసు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు చెల్లించలేదని హాల్‌టిక్కెట్లు అపడం చట్టరీత్యా నేరం

**-ప్రిని ్సపాల్ సంతకం లేకున్నా డైరెక్ట్‌గా పరీక్షకు హాజరుకావచ్చు**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మార్చి 1 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్నాయి. పరీక్షలు రాసే విద్యార్థులకు ఫీజు బకాయిలు ఉన్నాయని హాజరు చాలలేదంటూ కొన్ని కళాశాలల యజమాన్యాలు అత్యధిక ఫీజులు వసూలుచేసే అధికారం ఏవరికి లేదని ఆర్ఐఒ ఎస్ఎస్వీ గురువయ్యశెట్టి పేర్కొన్నారు. ఇంటర్‌బోర్డు సెక్రెటరీ సౌరబ్‌గౌర్ ప్రత్యేక ఉత్తర్వులు జారీచేసినట్లు ఆయన తెలిపారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తు అన్‌లైన్‌లో కూడ హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. పరీక్షకకు హాజరయ్యే విద్యార్థులు ప్రిన్సిపాల్ సంతకం ఉండాల్సిన అవసరం లేదని డబ్బుకట్టలేదన్న బెంగపెట్టుకోక చక్కగా చదువుకొని పరీక్షలు ప్రశాంతంగా రాయాలని ఇంటర్ బోర్డు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ధర్మపురం పీఠాధిపతి

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి25,ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రంను ఆదివారంనాడు తమిళనాడు మయిలడుతురైకు చెందిన ధర్మపురం ఆధీన పీఠాధిపతి పరమాచార్య సావమిగల్ శ్రీశైలం మల్లన్న క్షేత్రంకు చేరుకున్నారు.వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ ఏఈఓ హహరిదాసు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అనంతరం ప్రముఖులు శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వారికి ఆలయఏఈఓశేషవస్త్రములతోసత్కరించిలడ్డుప్రసాదాలను అందజేసారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి25,ప్రభాతవార్త :** శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీస్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## సజావుగా గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణ

**:- సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ**

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** సజావుగా గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణ జరిగిందని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆదోని డివిజన్‌లో గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణ కొరకు ఆదోని 21,ఎమ్మిగనూరు 16,మంత్రాలయం 03 మండలాలలో మొత్తం 40పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే ఆదోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి,సిసి ఫుటేజ్ పరీక్ష నిర్వహణ పరిశీలించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్‌రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శివాభిషేకం..గురుస్వామి భవాని శంకర్



**ఎమ్మిగనూరు క్రైం,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటసాయి దేవాలయం నందు శివాఆశ్రమం నందు వైభవంగా శివాభిషేకం కార్యక్రమాన్ని గురుస్వామి భవాని శంకర్ అధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లింగేశ్వరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమం రోజు రెండు గంటల పాటు శివస్వాములచే నిర్వహించడం జరుగుతుంది. ముందుగా లింగేశ్వరుడికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అభిషేక ప్రియుడైన పరమశివున్ని విభూతి, గంధంతో, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను శివమాల దీక్ష భక్తుల నడుమ నిర్వహించారు. పరమశివుడు అభిషేక ప్రియుడని, ఓ పండు సమర్పించినా, ఓ చెంబుడు నీళ్ళతో అభిషేకించినా అనుగ్రహించే బోళాశంకరుడన్నారు. పాలాభిషేకం, పెరుగు, గంధం, నెయ్యి, తేనే వంటి పంచామృతంతో అభిషేకించడం ద్వారా అష్ట ఐశ్వర్యాలు చేకూరుతాయని తెలిపారు. పూజా కార్యక్రమానికి మహిళలు వందల సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. శివస్వాముల భక్తీ గీతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శివాఆశ్రమం పూజా కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భక్తులను గురుస్వామి భవాని శంకర్ తీర్థ ప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు. అదేవిధంగా మార్చి 9వ తేదిన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంతో పాటు రథోత్సవ కార్యక్రమం కూడ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి కృప పోందాలని కోరారు.

# భూమా కుటుంబం పై నమ్మకంతోనే పార్టీలోకి వలసలు



**చాగలమర్రి, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** భూమా కుటుంబం మీద ఉన్న నమ్మకంతోనే వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వలసలు వస్తున్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని రాంపల్లె గ్రామానికి చెందిన చౌవ్వ రామకృష్ణారెడ్డి,చౌవ్వ వెంకటేశ్వరరెడ్డి,చౌవ్వ ప్రసాదరెడ్డి,చౌవ్వ కోటిరెడ్డి,వెంకట్రామిరెడ్డి,బైపురెడ్డి,జయరామిరెడ్డి, అంకాల్‌రెడ్డి, శివారెడ్డి,ఫకృద్దీన్‌లతోపాటు మరో 15 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరికి భూమా అఖిలప్రియ,భార్గవ్‌రామ్‌లు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం అఖిలప్రియ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు,రైతులకు ప్రతిఒక్కరికి తీవ్ర అన్యాయం జరిగిందని తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర పరిస్థితులు చక్కబడతాయన్నారు.ఆ నమ్మకంతోనే ఏ గ్రామానికి వెళ్లినా స్వచ్ఛందంగా వారికి వారే పార్టీలోకి వస్తున్నారని తెలిపారు.అందరు కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీ విజయం కోసం పనిచేయాలన్నారు.భూమా నాగిరెడ్డి,శోభానాగిరెడ్డి వారి కార్యకర్తలకు ఏ చిన్న ఆపద వచ్చినా తక్షణమే స్పందించేవారని అదే దారిలోనే తాము కూడా కార్యకర్తకలు ఏ కష్టమొచ్చినా ముందుంటామన్నారు.తల్లిదండ్రులులేని తమకు తాలుకా ప్రజలే తల్లిదండ్రులుగా,అన్నదమ్ములుగా,అక్కాచెల్లెలుగా భావిస్తున్నామని తనను తమ బిడ్డ అనుకొని దీవించాలని కోరారు.తల్లిదండ్రులు చనిపోయిన తరువాత రాజకీయాల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని తమ కుటుంబం వారే తమ పై వేళెత్తి చూపుతుంటే ప్రజలు మాత్రం తమ బిడ్డల్లాగా అక్కును చేర్చుకుంటున్నారన్నారు.పార్టీలో చేరిన వారందరిని తమ కుటుంబం మాదిరిగానే చూసుకుంటామని ఏ ఒక్కరికి ఇబ్బంది కలిగివ్వమని పాత,కొత్త ప్రతిఒక్కరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయం కోసం పనిచేద్దామని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా,మాజీ సర్పంచ్ పరమేశ్వరమ్మ,లక్ష్మిరెడ్డి, భూషనం, వెంకటేశ్వరరెడ్డి,వెంకట్రామిరెడ్డి,బ్రహ్మానందరెడ్డి,నూర్ బాషా,బాబయ్య, రామకృష్ణారెడ్డి,పెద్ద ఈశ్వర్‌రెడ్డి,అజీమ్,షబూల్ మొహిద్దీన్,ముల్లా అనిఫ్,మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి,జిల్లా మైనార్టీనాయకులు కొలిమి ఉసేన్‌వలి, కొలిమి షరీఫ్,టీడీపీ నాయకులు జెట్టి నాగరాజు,ముల్లా అజీమ్,కరీముల్లా,బంగారు అబ్దుల్లా,సంజీవరెడ్డి,శేఖర్‌రెడ్డి,సూర్యనారాయణ ,చిన్ననరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్ష- జిల్లా కలెక్టర్



**నంద్యాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని నంద్యాల జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఉదయం 10.30గంటల నుండి 01.00గంటల వరకు గ్రూప్-2 పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 44 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించడం జరిగిందని 85.05శాతం అభ్యర్థుల హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 14670మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 12,478మంది పరీక్షకు హాజరయ్యారని 2192మంది గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయని జిల్లా కలెక్టర్ తెలిపారు

## దళితుల నిదులు దుర్వినియోగము చేసిన వైసిపిప్రభుత్వం-అబిరుచి మధు



**నంద్యాల, పిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రాన్ని పాలించే వైసిపి ప్రభుత్వం దలితుల కోసం కేంద్రము విడుదల చేస్తున్న నిదులు దుర్వినియోగము చేసినందని బిజెపి నందా ్యల అసెంబ్లీ అభ్యర్తి అబిరుచి మదు అరోపించారు. బిజెపి అద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దళిత మోర్చా రచ్చబండల కార్యక్రమమం నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 8 వేల గ్రామా పంచాయతీల్లో బస్తీ సంపర్క్ అబియాన్ పేరుతో కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో బాగంగా ఎపిలో రాష్ట్ర స్థాయి దలిత రచ్చబండ కార్యక్రమము చేపట్టారు ఇందులో బాగంగా నంద్యాలల్లో నిర్వహించిన సభలో అబిరుచి మదు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సి అబివృద్ది కోసం కేంద్రములోని ప్రదాని నరేంద్ర మోడీ నిదులు విడుదల చేస్తే ఇక్కడున్న వైసిపి ప్రభుత్వ వాటిని పక్కదారి పట్టించిందని చెప్పారు. ఎస్సిల సమస్యలపై వారి అబివృద్దిపై ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసిన దర్నాలు చేసిన ఈప్రభుత్వానికి చలనము లేదన్నారు. కేంద్రము ఎస్సిలకు నిదులు విదుద చేస్తే అ నిదులను దుర్వినియోగము చేస్తున్నదని చెప్పారు. రాష్ట్రానికి ఎస్సి మహిళా హోం మంత్రిగా ఉన్న దళితులపై దాడులు దౌర్జన్యాలు అవమానాలు జరుగుతునే ఉన్నాయని చెప్పారు.పోలీసుల లెక్కల ప్రకారము రాష్ట్రంలో500మంది బాదితులు కేసులు పెట్టిన ఇప్పటివరకు జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఈ ప్రభుత్వంనకు ఎస్సిలపై ఏ మాత్రము అబిమానము ఉందో ఇట్లే అర్థము అవుతుందన్నారు. ఎస్సిల అబివృద్ది కోసం నేటి నుండి బిజెపి ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో రచ్చ బండ కార్యక్రమము నిర్వహిస్తున్నదని చెప్పారు.

## జనని బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని శివరామ్ థియేటర్ సమీపంలో ఏర్పాటుచేసిన జనని మ్యూచువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు బ్యాంకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే బ్యాంకు నిర్వాహకులు మాట్లాడుతూ 31 రోజులు నుంచి 90 రోజుల వరకు 6శాతం వడ్డీ,91 రోజుల నుంచి 180 రోజులకు 8శాతం వడ్డీ,181 రోజులు నుంచి 1 సంవత్సరంలోపు 9.5శాతం వడ్డీ,ఒక సంవత్సరం నుండి 2 సంవత్సరాల లోపు 12శాతం,2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాలలోపు 12.5శాతం వడ్డీ,3 సంవత్సరాల నుండి 4 సంవత్సరాలకు 13శాతం వడ్డీని తమ బ్యాంకులో డబ్బు డిపాజిటర్లకు చెల్లించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలయ్య,జనని బ్యాంకు సిబ్బంది రామసుబ్బారెడ్డి,బాబుల్,ఎమ్మార్పీఎస్ పెద్ద మునయ్య తదితరులు పాల్గొన్నారు.

## చౌడమ్మకు పట్టు వస్త్రాలను సమర్పించిన కుడా చైర్మన్ కోట్ల హర్ష



**కోడుమూరు,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** జాతర ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి శ్రీచౌడేశ్వరీ మాతకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ప్రతి ఏటా ఇక్కడ వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి జాతర సందర్భంగా పట్టువస్త్రాలను అందజేయడం వారికి అనవాయితీగా మారింది. నేడు జరిగిన ఉత్సవాలకు కూడా వైసీసీ శ్రేణులు ఎంతో ఆర్భాటంతో ఆలయం దగ్గరకు వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం కోట్ల హర్ష ఆలయ కమిటి సభ్యులతో ముచ ్చటించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్, కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు బి.వి క్రిష్ణారెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ బి.రమేష్‌నాయుడు, స్థానిక వైసీపీ నాయకులు జీతూరి ప్రవీణ్‌కుమార్,రవికుమార్‌రెడ్డి, ఎం.రవికుమార్,లింగమూర్తి,లింగమయ్య,మాదులు,బి.వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు హనుమంతు,రాఘవేంద్ర,నాగార్జున నాయుడు,లింగన్న,కట్టెల శ్రీనివాసులు,రవిశంకర్,జగదీష్,సిపిఐ నాయకులు రాజు పాల్గొన్నారు.

## రెబల్ అభ్యర్థిగా పోటి చేయనున్న ధర్మారం



**ప్యాపిలి పిబ్రవరి25(ప్రభాతవార్త):** డోన్ నియోజకవర్గంలో టిడిపి రాజకీయాలు రచ్చకెకా ్కయి. డోన్ నుండి ధర్మారం సుబ్బారెడ్డియే టిడిపి అభ్యర్థి అని జలదుర్గం బహిరంగసభలో ప్రకటించిన టిడిపి అధినేత చంద్రబాబు చివరకు డోన్ టిడిపి టిక్కెట్టును కోట్ల సూర్య ప్రకాశరెడ్డికి ఇవ్వడంతో ధర్మారం అనుచరులు అగ్రహనికి గురవుతున్నారు. ప్రజల సాక్షిగా ప్రకటించిన సుబ్బారెడ్డిని కాకుండ కోట్లకు టిక్కెట్టు ఇవ్వడం ఏమిటని నిలదీస్తున్నారు. రాజకీయ చరిత్ర కలిగిన డోన్ నియోజకవర్గంలో రానున్న ఎన్నికలు ఉత్కంఠను కలిగిస్తున్నాయి. టిక్కెట్టు దక్కక పోవడంతో ధర్మారం తమ అనుచరులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సమాచారం. గురువారం లేదా శుక్రవారం కుటుంబ సభ్యులు, అభిమానులు, అనుచరులతో సమావేశమై రాజకీయ భవిష్యత్తుపై సమాలోచనలు చేసిన తరువాత నిర్ణయం ప్రకటిస్తారని తెలిసింది. టిడిపి టిక్కెట్టు ఇవ్వకపోవడంతో నియోజకవర్గం నుండి రెబల్ అభ్యర్థిగా ధర్మారం బరిలో నిలుస్తారని వినికిడి. రెండున్నర సంవత్సరాలుగా టిడిపి బలోపేతానికి కృషి చేస్తే ధర్మారంకు ఇచ్చే గౌరవం ఇదేనా అని కార్యకర్తలు నిలదీస్తున్నారు. టిడిపి అభ్యర్థిగా ధర్మారంకు అవకాశం ఇచ్చి ఉంటే విజయం సాధించేవారని అభిమానులు వాదిస్తున్నారు. నియోజకవర్గంలో కీలక మండలమైన ప్యాపిలిలో ధర్మారం సుబ్బారెడ్డి రెబల్‌గా బరిలో నిలిస్తే టిడిపి అభ్యర్థి ఓట్లకు గండిపడే అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు. నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాలలో కొంతవరకు పట్టుఉన్న ధర్మారం రెబల్‌గా పోటి చేస్తే టిడిపికి నష్టం కలిగే అవకాశాలు కనిపిస్తున్నాయని చర్చిస్తున్నారు. మంత్రి బుగ్గన ఓటమే తమ ధ్యేయమని ప్రకటించే ధర్మారం రెబల్‌గా పోటిచేసి ఆర్థికశాఖ మంత్రి విజయానికి పరోక్షంగా సహకారం అందిస్తారా అన్న కోణంలో కూడ ప్రజలు ఆలోచిస్తున్నారు. ముందు నీ టిక్కెట్ చూసుకో అన్న మంత్రి బుగ్గన మాటలను టిడిపి అధిష్టానం చెవిలో పడినట్లుగా కోట్లను అభ్యర్థిగా ప్రకటించి ధర్మారం షాక్ ఇచ్చింది. రెండున్నర సంవత్సరాలుగా టిడిపి అధిష్టానం నిర్దేశించిన కార్యక్రమాల నిర్వహణలో ధర్మారం ముందంజలో ఉన్నప్పటికి గెలుపు అవకాశాలను పెంచుకోలేదని భావించి టిక్కెట్టును కోట్లకు కేటాయించారనే వాదనలు ఉన్నాయి. కోట్లకు టిక్కెట్టు ఇచ్చే ముందు కూడ ధర్మారంతో అధిష్టానం సూత్రపాయంగా మాట్లాడిందని, కోట్లకు ఇస్తే అభ్యంతరం లేదనే ధర్మారం సెలవిచ్చినట్లు పుకార్లుషికార్లు చేస్తున్నాయి. డోన్ రాజకీయాలలో కలిగిన మార్పుల ప్రభావం ప్యాపిలి మండలంపై తీవ్రంగా ఉంటుందనేది జగమెరిగిన సత్యం. ధర్మారం వెంట ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇప్పటికే కోట్ల పంచన చేరినట్లు వార్తలు ఉన్నాయి. అయితే ధర్మారంను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ధర్మారం సుబ్బారెడ్డి రెబల్‌గా బరిలో దిగితే నియోజకవర్గంలో సైకిల్‌కు కష్టకాలంగా మారి ఫ్యాన్ స్పీడుకు మార్గంగా మారుతుందని చెపుతున్నారు. ఏది ఏమైనప్పటికి ధర్మారం తీసుకునే నిర్ణయంపై డోన్ నియోజకవర్గ అధినేత భవిష్యత్తు ఆధారపడి ఉందనడంలో సందేహాలకు తావులేదు. నియోజకవర్గ రాజకీయాలలో ఏమి జరుగుతుందో తెలుసుకోవాలంటే మరి కొంత కాలం వేచి చూడక తప్పదు మరి...

## కార్యకర్తలే పార్టీకి వెన్నముక



**హొళగుంద,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** వైసిపి పార్టీకి కార్యకర్తలే వెన్నముక అని ఆలూరు వైసిపి ఇంచార్ ్జ విరుపాక్షి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని వైకాపా నాయకులు,కార్యకర్తలు ఆయనకు పూలమాలలు,తప్పెట్లతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గజ్జహళ్లి గ్రామంలోని శ్రీ పోతులింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బస్టాండ్‌లో వెలసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విరుపాక్షి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలతో ఇవ్వని హామీలు కూడా వందశాతం నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. రాష్ట్రంలోని నిరుపేద ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతిఒక్కరి గడప వద్దకే సంక్షేమ పథకాలను అందచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి సంక్షేమ ఫలాలు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సిఎం జగన్ ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం వందవాగిలి గ్రామంలో గ్రామ పురవీధుల గుండా భారీ ర్యాలీ చేపట్టారు. వందవాగిలి గ్రామ సమావేశంలో మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్తగా తనను నియమించారన్నారు. మొదటిసారిగా గ్రామానికి వచ్చిన తనను పూలమాలతో స్వాగతం పలకడాన్ని జీవితంలో మర్చిపోలేనన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను గ్రామాల్లోనే ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలను ఇంటివద్దకే అందచేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గ్రామంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో గ్రామాల రూపురేకలు మార్చిన ఘనత వైకాపా ప్రభుత్వానిదేనన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఆలూరు నుండి తనను ఎమ్మెల్యేగా గెలిపించి సిఎం జగన్‌కు కానుకగా అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ,కుందనగుర్తి నాగప్ప,వెంకటేష్,మొలగవల్లి రామాంజనేయులు, చిప్పగిరి మండల కన్వినర్ మారయ్య,మండల కన్వినర్ షఫీవుల్లా,జడ్పిటిసి బావ శేషప్ప,ఎంపిపి తనయుడు ఈసా,జేసిఎస్ మండల నాయకులు మల్లికార్జున,వైస్ ఎంపిపి కెంచప్ప,ఎల్లార్తి దర్గప్ప,సచివాలయ కన్వినర్ దస్తగిరి,ఇమామ్ హుసేన్,హచ్చొళ్లి గర్జప్ప,శీనప్ప,బజారి,మూకయ్య, వందవాగిలి వైకాపా నాయకులు ప్రతాప్‌రెడ్డి,విరుపాక్షిరెడ్డి,హనుమంతరెడ్డి, మంజునాథ్‌రెడ్డి,చిన్న రామలింగయ్య స్వామి,దక్షిణమూర్తి స్వామి,శేషన్న,లక్ష్మన్న,బంగారి,మాల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం టికెట్ పెండింగ్‌పై తెలుగు తమ్ముళ్లలో ఉత్కంఠ..!





**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** మంత్రాలయం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి విషయమై పార్టీ అధిష్టానం ఎటూ తేల్చుకో లేకపోతుంది. అధినేత చంద్రబాబునాయుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను శుక్రవారం ప్రకటించగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో మంత్రాలయంతో పాటు మరికొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించకుండ పెండింగ్‌లో పెట్టారు. దీంతో తమ నాయకులకు సీటు వస్తుందో..రాదోనని..తెలుగు తమ్ముళ్లలో ఉత్కంఠ నెలకొంది. మంత్రాలయం నియోజకవర్గంలో పెద్దకడుబూరు,కోసిగి, కౌతాళం,మంత్రాలయం మండలాలు కలిపి దాదాపు 2లక్షల ఓటర్లు ఉన్నారు. అయితే పెద్దకడుబూరు మండలంలో 40వేలకు పైగా ఓటర్లు ఉండడంతో అభ్యర్థుల గెలుపులో ప్రతి అసెంబ్లీ ఎన్నికలో కీలకపాత్ర పోషించిందని చెప్పవచ్చు. గత ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి బాలనాగిరెడ్డికి పెద్దకడుబూరు మండలం నుండి 10వేల మెజార్టీ రావడంతో నేడు వైసిపి,టిడిపి నాయకులు మరోసారి మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గత ఎన్నికల్లో వైసిపికి వచ్చిన 10వేల మెజార్టీ వచ్చింది ఆ మెజార్టీని ఈసారి ఎలాగైనా టిడిపి వైపు రాబట్టుకోవాలని స్థానిక టిడిపి నాయకులు సీరియస్‌గా పనిచేస్తున్నారు. అయితే బిసి నేతలు అసెంబ్లీ టికెట్ కోసం తెరపైకి రావడంతో ఏ కార్యకర్త ఎవరికి సపోర్ట్ చేయాలో తెలియక కార్యకర్తల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. కౌతాళం,కోసిగి మండలాల్లో తిక్కారెడ్డికి సొంత పార్టీలోనే అసమ్మతి సెగ ఉన్నా పెద్దకడుబూరు మండలంలో మాత్రం పూర్తిస్థాయిలో తెదేపా నాయకులంతా తిక్కారెడ్డి వెంట నడుస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి మంత్రాలయం టికెట్టు కచ్చితంగా బిసి నేతకే వస్తుందని ప్రచారం జరుగుతుండగా బిసి బోయ వాల్మీకులంతా బిసి నేతవైపు ఉండాలని టిడిపి నేతలు కౌతాళం ఉలిగయ్య, మాధవరం రాఘవేంద్రరెడ్డిలు ఫోన్ల ద్వారా టిప్పటికే అన్ని గ్రామాల నాయకుల మద్దతును కూడగట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉంటే టికెట్ ఎవరికి వస్తుందో తెలియదు..తాము ఎవరివైపు వచ్చి ఏం చేస్తామని.. అప్పటి పరిస్థితులను బట్టి మద్దతు తెలియజేస్తామని ఆయా గ్రామాల టిడిపి నాయకులు బిసి నాయకులకు హామీ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ప్రారంభం నుండి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కష్టాల్లో ఉంటే ఆదుకుంటూ ముందుకెళ్తున్న టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డికి సపోర్ట్ చేయాలా లేక..బిసి కుల ప్రాతిపదికన బిసి నేతలకు మద్దతు తెలపాలా అని కార్యకర్తలు మల్లగుల్లలు పడుతున్నారు. టిడిపి పార్టీలో జరుగుతున్న టికెట్ల వ్యవహారంపై ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అనుచరులు నిశితంగా గమనిస్తూ టిడిపిలో వచ్చే విభేదాలు తమకు అనుకూలంగా మలచుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. టికెట్ విషయం అధిష్టానం ఎంత తొందరగా ప్రకటిస్తే పార్టీకి అంత మేలు జరుగుతుందని ఎన్నికలు సమీపిస్తున్నందున టిడిపి అభ్యర్థుల గెలుపుకు నాయకులంతా సమిష్టిగా ప్రజల్లోకి వెలితే ఈ సారి మంత్రాలయంలో టిడిపి జెండా ఎగరడం ఖాయమని తెలుగు తమ్ముళ్ల ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ముద్దాయిలు అరెస్టు

**పత్తికొండ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** ఆదివారం ఉదయం 9.30గంటలకు పులికొండకు చెందిన వరదరాజు నాయుడు తన కుమార్తె శ్రీదేవితో కలిసి తన మోటారు సైకిల్ మీద పులికొండ నుంచి పత్తికొండ ఆసుపత్రికి వస్తుండగా మార్గమధ్యలో దూదేకొండ సుంకులమ్మ గుడి వద్ద దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన సత్య నారాయణనాయుడు మరియు ముగ్గురు స్నేహితులతో కలిసి తన స్కార్పియో వాహనం నంబర్ ఏపి21ఎఫ్ 4545లో దూదేకొండకు వచ్చి ఫిర్యాదుదారున్ని అడ్డగించి తుపాకీతో బెదిరించి వరదరాజుల నాయుడు కుమార్తెను బలవంతంగా కిడ్నాప్ చేసి స్కార్పియో వాహనంలో ఎక్కించుకుని అడ్డువచ్చిన ఫిర్యాదుదారుడుని కొట్టి పారిపోయారు. దీనిపై వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముద్దాయి పాలేకర్ సత్యనారాయణ నాయుడుని మరియు కిడ్నాప్‌కు గురైన శ్రీదేవి అనే అమ్మాయిని మరియు కిడ్నాప్‌కు సహకరించినటువంటి ఎ4 బోయ బతుకన్న ముద్దాయిని మరియు కిడ్నాప్‌కు ఉపయోగించినటువంటి స్కార్పియో వాహనాన్ని ముద్దాయి వద్ద నుంచి ఒక తుపాకీని స్వాధీనం చేసుకుని ముద్దాయి ఎ1,ఎ4ని మద్యాహ్నం 1.30గంటలకు హోస్కూర్ సర్కిల్ వద్ద అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం పంపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## నాగలూటి-పెద్దచెరువు ప్రాంతాల పరిశీలన

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి25,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో మార్చి 1 నుండి 11 వ తేది వరకు జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగునున్న నేపధ్యాంలో ఆదివారంనాడు శ్రీశైలదేవస్థానం ఈఈ డి.పెద్దిరాజు ఏర్పాట్ల పైన నాగలూటి-పెద్దచెరువు ప్రాంతాలను ఇంజనీరింగ్ ఈఈలు రామకృష్ణ,మురళీధర్‌రెడ్డిలతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అదే విధంగా అవీశాఖ రేంజ్ అధికారి దోరస్వామి,అటవీ సిబ్బంది కూడా ఈ పరిశీలనలో పాల్గొన్నారు.క్షేత్రంకు పెద్ద ఎత్తున భక్తులు కాలినడకన వచ్చే భక్తులకు అటవీశాఖ,వైద్యఆరోగ్యశాఖ సహకారంతో వివిద సౌకర్యాలు కల్పించబడుతున్నాయి.ఈ సందర్భంగా ఈఈ మాట్లడుతూ కాలిబాట మార్గంలో మంచినీటి సదుపాయం,నాగులూటి వద్ద భక్తులు సేదతీరేందుకు వీలుగా జంగిల్ క్లియరెన్స్ చెపట్టబడిందన్నారు.పెద్దచెరువు వద్ద గత సంవత్సరం కంటే కూడా అదనంగా చలువపందిళ్ళు వేయాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు.కాగా కాలిబాటలో వచ్చే భక్తులకు వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. వైద్యశిభిరాలలో సంబందించిన పూతమందులు,మాత్రలు మొదలైనవి అందుబాటులో వుంచేందుకు చర్యలు చేపట్టాలని దేవస్థాన వైద్య విభాగాన్ని ఆదేశించారు.కాలిబాటన వచ్చే భక్తులకు ఎటువంటి లోటు రాకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.